సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 04 మే 2024 | పేజీలు 11

# ఘనంగా భాష్యకారుల ఉత్సవాలు ప్రారంభం





**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో భాష్యకారుల ఉత్సవం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. 19 రోజుల పాటు ఈ ఉత్సవం జరుగనుంది. మే 12న శ్రీ భాష్యకార్ల సాత్తుమొర నిర్వహిస్తారు. భగవద్ రామానుజులు విశిష్టాద్వైత సిద్ధాంతపరంగా మీమాంస గ్రంథానికి "శ్రీభాష్యం" పేరుతో వ్యాఖ్యానం చేశారు. అందుకే భాష్యకారులుగా పేరొందారు. శ్రీరామానుజుల వారు జన్మించిన అరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాదీ శ్రీవారి ఆలయంలో భాష్యకార్ల సాత్తుమొర నిర్వహిస్తారు. భాష్యకారుల ఉత్సవాల మొదటిరోజున శుంక్రవారం ఉదయం శ్రీవారి ఆలయంలో మొదటి గంట అనంతరం శ్రీ రామానుజులవారిని బంగారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా జీయ్యంగార్లు దివ్య ప్రబంధ గోష్టి చేపట్టారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, తిరుమల చిన్నజీయర్‌స్వామి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# రైతులు కళ్ళల్లో ఆనందాన్ని నింపడమే లక్ష్యం

**-టీడీపీ హయాంలోనే కార్మికుల సంక్షేమం**
**- చక్కెర కర్మాగార ఉద్యోగుల పెండింగ్ జీతభత్యాలను చెల్లిస్తాం**
**- సంక్షేమ పాలనకు పట్టం కట్టండి**
**- ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్**

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం బీవీరెడ్డి కాలనీలోని ఆయన నివాసంలో చిత్తూరు చక్కెర ఫ్యాక్టరీ ఉద్యోగులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ గత 22 ఏళ్లుగా తమకు రావాల్సిన వేతన బకాయిలను చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా తమతో సమావేశం నిర్వహించి అధికారంలోకి రాగానే బకాయిలన్నీ చెల్లిస్తానని హామీ ఇచ్చి విస్మరించారని దుయ్యబట్టారు. చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీలో కన్సాలిడేట్ ఉద్యోగులు 320 మంది ఉన్నారని, వీరికి రావాల్సిన జీతభత్యాలు ఇవ్వలేదని అవేదన వ్యక్తం చేశారు. 14

మిగతా 2లో



షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగులతో మాజీ ఎమ్మెల్సీ కె బాబు, ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్

# అవినీతికి కేరాఫ్ అడ్రస్ భూమన

**- ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి**



05 పేజీలో

# పెన్షన్ తీసుకోవాలంటే ఎన్ని కష్టాలో...



- పాపం వృద్ధులు అగుచాట్లు
- తొమ్మిది గంటల నుండి బ్యాంకుల వద్ద పడిగాపులు
- ఆధార్ లింక్ లేదు బ్యాంక్ అకౌంట్ రన్నింగ్ లేదు అంటూ వృద్ధులను తిప్పుతున్న బ్యాంకర్లు
- అప్పుంటే పెన్షన్ కట్ చేస్తున్న బ్యాంకర్లు
- ఎలా బతకాలి అంటున్న బాధితులు

**దొరవారిసత్రం మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, మొదలగు పలు రకాల పింఛన్లను, గ్రామ వలంటీర్ల ద్వారా వారికి అందిస్తూ ఉండేరు, అయితే ఎన్నికల కోడ్ కారణంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఈ పింఛన్లను వాలంటీర్ల ద్వారా అందించకూడదని పింఛన్ దారుల బ్యాంకు ఖాతాలో జమ చేశారు. ఈ బ్యాంకుల వద్దకు వృద్ధులు వికలాంగులు పింఛన్ తీసుకోవాలంటే పలు ఇబ్బందులు పడుతున్నారు. 9 గంటల నుంచి బ్యాంకుల వద్దకు చేరుకొని, బ్యాంకర్ల కోసం ఎదురు చూస్తున్నారు. తీరా పింఛన్ తీసుకునే సమయంలో బ్యాంక్ అకౌంట్‌కి ఆధార్‌లింక్ లేదని, బ్యాంక్ అకౌంటు రన్నింగ్‌లో లేదని, వారిని తిప్పు కుంటున్నారు. తీరా అన్ని చేసుకొని వచ్చే సమయానికి మీరు అప్పు ఉన్నారు, మీరు గతంలో జామిన్ సంతకాలు పెట్టి ఉన్నారంటూ వారికి వచ్చే పింఛన్ రూ.3000 "కట్ చేస్తున్నారు." దీంతో వృద్ధులు వికలాంగులు ఈ నెల అంతా ఎలా బతకాలి అంటూ, నిరాశగా వెను తిరుగుతున్నారు. ఏప్రిల్ నెలలో మాత్రం సచివాలయం సిబ్బంది ఇవ్వడం జరిగింది. అదే క్రమంలో ఈ నెలలో కూడా ఇచ్చి ఉంటే బాగుంటుంది కదా అంటూ పలువురు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. దీర్ఘకాలిక వ్యాధులు అనగా షుగర్ ఇలాంటి వ్యాధులు ఉన్నవారు, మాత్రలు తెచ్చుకునేందుకు ఈ పింఛన్ ఉపయోగించుకుంటారు ఈ నెలలో మాకు ప్రభుత్వం ఉచితంగా అందించే పింఛన్ కూడా బ్యాంకర్లు అప్పు ఉన్నామని జామిన్ సంతకాలు పెట్టామని ఇవ్వకుండా జమ చేసుకుంటే ఈ నెల అంతా ఎలా బ్రతకాలి అంటూ వివిధ పింఛన్దారులు బాధపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి. ప్రభుత్వం ఉచితంగా అందించే వివిధ రకాల పింఛన్లను బ్యాంకులలో జమ చేయకుండా వారికి అందజేసే విధంగా చర్యలు తీసుకుంటే వృద్ధులు వికలాంగులమైన మేము బ్రతకగలము అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.





# 5, 6 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షణ్మోహన్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బందికి, అత్యవసర శాఖలో పనిచేసే ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల శాఖలు, వీడియోగ్రాఫర్లు, డ్రైవర్లు వారి ఓటు హక్కుని ఈనెల 5, 6వ తేదీల్లో వినియోగించుకోవచ్చునని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు 2024కు సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని, ఈ నేపథ్యంలో జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి సంబంధించి ప్రతి నియోజకవర్గ పరిధిలో ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఉ.9.30 నుండి సా.6 గం. ల వరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోగలరని, జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాలలో పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగస్తులు జిల్లా కలెక్టరేట్ లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చునని ఇందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటన తెలిపారు. అందులో ఫెసిలిటేషన్ వివరాలిలా ఉన్నాయి. 165-పుంగనూరు నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం బసవరాజ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పుంగనూరు. 170-నగరి నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం

మిగతా 2లో

వైసీపీకి తొత్తులుగా

# అధికారులు



08 పేజీలో

# అకాల వర్షాలకు అపార నష్టం



04 పేజీలో

# ప్రశాంత ఎన్నికలకు రంగం సిద్ధం

**- హింసాత్మక సంఘటనలు చోటు లేదు**
**- రీపోల్‌కి తావు లేదు - పారదర్శక నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణ లక్ష్యం**
**- అందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి - కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** భారత ఎన్నికల కమిషన్, న్యూ ఢిల్లీ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్‌వ్యాస్ 4వ దశలో ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల జిల్లా ఎన్నికల అధికారులు, పార్లమెంట్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు ఎక్స్పెండిచర్, ఎన్నికల కమిషన్ నుండి జిల్లాలకు కేటాయించబడిన ఎన్నికల సాధారణ, వ్యయ పరిశీలకులతో శుక్రవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక

మిగతా 2లో



## 5, 6 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్

(మొదటిపేజీ తరువాయి..)

జడ్పీ ఉన్నత బాలికలు పాఠశాల, పుత్తూరు.171 జీ డి నెల్లూరు నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం ఎంపిపి పాఠశాల, జీ డి నెల్లూరు, 172–చిత్తూరు నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం పి వి కే ఎన్ ప్రభుత్వ కళాశాల గిరీం పేట, చిత్తూరు,173–పూతలపట్టు నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం జడ్పీ ఉన్నత పాఠశాల, పూతలపట్టు,174 పలమనేరు నియోజక వర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పలమనేరు, 175–కుప్పం నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం,పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు విధిగా ఎపిక్ ఐ డి ఓటరు కార్డు, ఆదార్ కార్డ్, ప్రభుత్వంచే జారీ చేయబడ్డ ఇతర గుర్తింపు కార్డులు,ఎన్నికల విధులకు కేటాయిస్తూ ఇచిన ఉత్తర్వుల కాపీలను తీసుకు వెళ్ళాల్సి ఉంటుందని తెలిపారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఎస్సీ వి నాయుడు జన్మదిన వేడుకలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు 68వ జన్మదినం వారి క్లాస్మేట్ మరియు ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు పాల్గొని 68వ జన్మదిన సందర్భంగా కేక్‌ను కట్ చేసి తినిపించారు. ఈ కార్యక్రమంలో ఆనందోత్సాహంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు మాట్లాడుతూ నిత్యం ప్రజాసేవలో ఉన్న మిత్రుడు ఎస్సి వి నాయుడుకి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని ప్రార్థించారు.

## వైసీపీ అభ్యర్థి కృపా లక్ష్మికి మద్దతుగా ఎన్నికల ప్రచారం



పూల వారి కండ్రిగ గ్రామంలో ప్రచార నిర్వహిస్తున్న వైకాపా నాయకులు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కృపా లక్ష్మి విజయం కోసం వెదురుకుప్పం మండలం వైసీపీ నాయకులు శుక్రవారం విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలోని కొమరగుంట సచివాలయం పరిధిలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి కృపాలక్ష్మిని గెలిపించాలని కోరారు. సంక్షేమ ఫలాలు తిరిగి అందరికీ అందాలంటే రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారాన్ని చేపట్టాలని దీనికి అనుగుణంగా ఓట్లు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి చలం పాలెం సుకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు కామసాని పద్మనాభరెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పేట ధనంజయల్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ ముని చంద్రారెడ్డి, గృహసారధుల మండల కన్వీనర్ బట్టి సుబ్రహ్మణ్యం, వైకాపా నాయకులు భీమశంకర్ రెడ్డి, మునిరత్నం రెడ్డి, సచివాలయం కన్వీనర్లు జగదీశ్వర్ రెడ్డి, వెంకటేష్,, బండి రోసి రెడ్డి, బొజ్జ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణుల సంక్షేమమే టీడీపీ ధ్యేయం - కోట చంద్రశేఖర్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** నాయీ బ్రాహ్మణుల సంక్షేమమే టీడీపీ ధ్యేయమని ఆ పార్టీ నాయి బ్రాహ్మణ సాధికార సమితి సోషల్ మీడియా కన్వీనర్ కోట.చంద్రశేఖర్ అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంటలో శుక్రవారం నాయీ బ్రాహ్మణ సాధికార సమితి ఆధ్వర్యంలో సెలూన్ షాపులకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట. చంద్రశేఖర్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అప్పుడే నాయీ బ్రాహ్మణులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో నాయిబ్రాహ్మణుల అభివృద్ధికి చేపట్టిన పథకాల గురించి కోట చంద్రశేఖర్ వివరించారు. నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం లో అరాచక పాలన పోయి నీతికి నిజాయితీకి మారుపేరు అయిన బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పాలన కావాలంటే సుధీర్ రెడ్డి ఎమ్మెల్యే కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నాయీబ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ పూడి గోపి, డి.కృష్ణమూర్తి, పి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిప్రోలు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బాలురకు దరఖాస్తుల ఆహ్వానం

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** నాయుడుపేట మండలం గొట్టిప్రోలులోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో బాలురకు 2024–25వ సంవత్సర ప్రవేశాలకు గాను దరఖాస్తులుస్వీకరించనున్నట్లు ప్రిన్సిపల్ పూండ్ల రవీంద్రయ్య ఓ ప్రకటనలో తెలియజేశారు.3వ తరగతి నుండి 6వ తరగతి వరకు అన్ని బ్యాక్ లాగ్ సీట్లలకు గాను ఎస్టీ (గిరిజన) అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.3వ తరగతిలో 40,4వ తరగతిలో 32,5వ తరగతిలో 28,6వ తరగతిలో 19 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు.ఐటీడీఏ (యానాదులు) ప్రాజెక్టు అధికారిని మందా రాణి ఆదేశాల మేరకు మే నెల 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కూడా ప్రకటనలో తెలియజేశారు.

## రైతులు కళ్ళల్లో ఆనందాన్ని నింపడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి..)

వేల మంది షేర్ హోల్డర్స్ షుగర్ ఫ్యాక్టరీ నందు పెట్టుబడి పెట్టి ఉన్నారని చెప్పారు. చందాలు వేసుకుని ఉద్యోగులు కళ్యాణ మండపం నిర్మించామని అందులో వచ్చే ఆదాయాన్ని సైతం తమకు ఇవ్వకుండా, ఇటీవల రైల్వే లైన్ కి స్థలం పోయిందని, అందుకు ప్రతిగా ఇచ్చిన రూ 3.50 కోట్లు కూడా తమ సంఘానికి అందకుండా నేరుగా ఇతరుల ఖాతాలో వేసుకోవడం జరిగిందని ఆరోపించారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన 32 కోట్ల రూపాయలు పర్మినెంట్ ఉద్యోగులకు మాత్రమే వేతనాలు చెల్లించారని, తమకు చెల్లించలేదని కుటుంబ పోషణ భారమైందని పూటగడవడం ఇబ్బందికరంగా ఉందని ఆవేదన చెందారు. తామంతా తెలుగుదేశం పార్టీకి మద్దతిస్తామని అధికారంలోకి రాగానే తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల సంఘం లోని కార్యదర్శి శ్రీనివాసులు, రమేష్, చోటు భాయ్, మురుగేష్, గురునాథరెడ్డి, ధనంజయలు నాయుడు, నరేంద్ర, వెంకటేష్ శంకర్ నాయుడు, గోవింద నాయుడు, దయాలన్, చంద్రశేఖర నాయుడు, తంగవేలు, మునిరత్నం నాయుడు, పుష్ప రాజ్, కుమార్‌లు తెలుగుదేశం పార్టీకి సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని పార్టీ కండువాలు వేయించుకొని టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ తెలుగుదేశం పార్టీ కండువాలను మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ లు వేసి తెలుగుదేశం పార్టీకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ తాను రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని అని రైతుల కష్టనష్టాలు తనకు బాగా తెలుసునని రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తానని చెప్పారు. చక్కెర ఫ్యాక్టరీ ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులు కార్మికులు అందరిపైనా ఉందని, ఆ ప్రాంతంలో ఐటి కార్నర్ ప్రాజెక్టులను తీసుకురావడంతో పాటు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. రైతు సంఘం నాయకులు నాగేశ్వర రాజు, కొత్తూరు బాబులు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి అన్ని రకాలుగా సహాయపడే విధంగా చర్యలు తీసుకోవాలని గురజాల జగన్ మోహన్ కు విజ్ఞప్తి చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి కుమ్మరి జిల్లాలోని చక్కెర కర్మాగారాలన్నింటిని నిర్వీర్యం చేశాడని రైతులను నమ్మించి నట్టేట ముంచేసాడని నిప్పులు చేరిగారు. విజయ డైరీ షుగర్ ఫ్యాక్టరీలలోని పాత సామాన్లను స్క్రాప్ కింద అమ్మేసి కొల్లగొట్టాలని వైసీపీ పాలకులు ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అన్నారు. రైతుల సంక్షేమానికి ఉపయోగపడే ఫ్యాక్టరీలు కాకుండా కోర్టులో దావాలు వేసి న్యాయపోరాటం చేస్తున్నామని న్యాయపోరాటానికి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఎమ్మెల్యేగా అభివృద్ధికి తన వంతు సాయం చేయాలని కోరారు. చక్కెర కర్మాగార కార్మికులకు అన్ని విధాలుగా రాజశేఖర్ అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల రైతులకు అండగా ఉంటానని గురజాల జగన్మోహన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ ఎన్ పీ రామకృష్ణ, తెలుగుదేశం నేత బాలాజీ నాయుడు, చక్కెర ఫ్యాక్టరీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సెందిల్ నాదన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికలకు రంగం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి..)

నిర్వహించగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి 23 –పార్లమెంట్ నియోజక వర్గ సాధారణ పరిశీలకులు ఉజ్వల్ కుమార్ ఘోష్, పోలీస్ అబ్జర్వర్ అరవింద్ సాల్వే, తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు ప్రదీప్ కుమార్, అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు వి.జి శేషాద్రి, మీను ఓలా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఈసిఐ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ మాట్లాడుతూ హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా రీ పోల్ కు తావు లేకుండా పారదర్శక నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా అందరూ కృషి చేయాలని కోరారు. ఎన్నికల నిర్వహణకు పోలింగ్ విధులు కేటాయించబడిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కీలకం అని, వారికి ఈవిఎం వాడకంపై పూర్తి అవగాహన ఉండాలని, ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ ప్రక్రియ లో చేయాల్సిన పనులు, చేయకూడని పనులు అనే అంశాలు ప్రిసైడింగ్ అధికారుల హ్యాండ్ బుక్ లో స్పష్టంగా ఉన్నాయని ఆ మేరకు అవగాహన కలిగి చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియలో లోపం ద్వారా రీపోల్ కు అవకాశం ఉండరాదని స్పష్టం చేశారు. ఈవిఎం వినియోగం, రీప్లేస్మెంట్ కు ఒక స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ఉందని ఆ మేరకు మాత్రమే చర్యలు ఉండాలని తెలిపారు. హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా, రీ పోల్ ఘటనలకు తావివ్వకుండా ఎన్నికల మార్గదర్శకాల మేరకు అందరూ కలిసి కట్టుగా కృషి చేసి ప్రశాంత వాతావరణంలో నిష్పాక్షిక పారదర్శక ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ జాగ్రత్తగా స్ట్రాంగ్ రూం నందు భద్ర పరచాలని, వీడియోగ్రఫీ ఉండాలని, ఎన్నికల సామాగ్రి పోలింగ్ ముందు రోజు డిస్ట్రిబ్యూషన్, పోల్ అయ్యాక రిసెప్షన్ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు, పర్యవేక్షణ ఉండాలని అన్నారు. పోలింగ్ కి 72 గం. ల ముందు నగదు, మద్యం, ఉచితాల పంపిణీ వంటివి జరగకుండా నిఘా ఉండాలని, పోలింగ్ కేంద్రాల్లో లైటింగ్, త్రాగు నీరు తదితర మౌలిక సదుపాయాలు ఉండాలని సూచించారు. ఫస్ట్ ఎయిడ్ ఏర్పాటు, నీడ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తిరుపతి జిల్లా నుండి ఉజ్వల్ కుమార్ ఘోష్ మాట్లాడుతూ తిరుపతి పార్లమెంటు పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంసిద్ధత గా ఉన్నారని తెలిపారు. పోలీస్ అబ్జర్వర్ అరవింద్ సాల్వే వివరిస్తూ ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు ఏర్పాటు అయ్యాయని స్వయంగా పరిశీలించానని తెలుపుతూ ఎస్ఎస్టీ, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తదితర ఏర్పాట్లు నిబంధనల మేరకు ఉన్నాయని, సెక్యూరిటీ ప్లాన్ నిబంధనల మేరకు సిద్ధం ఉన్నాయని తెలిపారు. పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు, అంతర్ జిల్లాల చెక్ పోస్టులు ఏర్పాటు ఉన్నాయని ఎప్పటికప్పుడు సీజర్ అంశాలు, ఎన్నికల వ్యయ పరిశీలన జిల్లాలో పక్కాగా ఉన్నాయని, జిల్లాలో సుమారు రూ. 20 కోట్ల వరకు సీజర్ చేశారని, జిల్లా యంత్రాంగం అన్ని సంసిద్ధంగా ఏర్పాట్లు చేశారు అని తెలిపారు. కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ వివరిస్తూ రాజకీయ పార్టీల అభ్యర్థులతో సమావేశం నిర్వహించి తదుపరి ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులు బిఎల్వోల ద్వారా సంబంధిత ఓటరుకు పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. గత సార్వత్రిక ఎన్నికలు 2019 లో రీపోల్ జరిగిన చరిత్ర ఉందని, చంద్రగిరి, తిరుపతి రెండు సెన్సిటివ్ అసెంబ్లీ నియోజకవర్గాలని, వాటిలో కేంద్ర బలగాలతో పాటు రాష్ట్ర బలగాలు, శత శాతం వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ నియామకం అవసరం మేరకు వీడియోగ్రఫీ చేపడుతున్నామని తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పాక్షిక పారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలా సన్నద్ధంగా ఉన్నామని వివరించారు. కనీస మౌలిక సదుపాయాలు పోలింగ్ కేంద్రాలలో కల్పించడంతో పాటు షేడ్, వీల్ చైర్స్, ర్యాంపు, మెడికల్ టీమ్ ఫ్లూయిడ్స్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తిరుపతి ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ మాట్లాడుతూ చంద్రగిరి, తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గాలు సెన్సిటివ్ అని, ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని, ఫ్లాగ్ మార్చ్ 840 పైగా నిర్వహించామని, అదనపు 3 కంపెనీల బలగాలు అవసరమున్నాయని తెలిపారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న తెలుగుదేశం పార్టీ

**సూళ్లూరుపేట మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట పట్టణ పరిధిలోని రాఘవయ్యపేట నందు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా రాఘవయ్య పేటలోని ప్రతి గడపకు వెళ్లి సూళ్లూరుపేట నియోజకవర్గ కూటమి అభ్యర్థిని శ్రీమతి నెలవల విజయశ్రీ,తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాదరావు లకు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించి, మే 13వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీయే అభ్యర్థులకు మద్దతుగా సైకిల్ మరియు కమలం గుర్తులపై తమ అమూల్యమైన ఓట్లను ముద్రించి అఖండ మెజారిటీతో గెలిపించవల్సినదిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి సూళ్లూరుపేట పట్టణ ప్రధాన కార్యదర్శి ఏ.జి.కిషోర్,పట్టణ తెలుగు యువత అధ్యక్షులు మేడా సాయి నారాయణ,పట్టణ మైనారిటీ నాయకులు ఆలిభాయ్, తెలుగుదేశం పార్టీ యువనాయకులు కట్టబోయిన వెంకటేష్ యాదవ్,రాఘవయ్యపేట బూత్ ఇంచార్జ్ శ్రీ చెన్నం శ్రీనివాసులు,వేలూరు వెంకట్,నాపా మునిరత్నమ్మ,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## వైభవంగా శ్రీకాళహస్తి ఎస్సీవి నాయుడు జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఎస్సి వి నాయుడు జన్మదిన వేడుకలు శుక్రవారం తిరుపతి జిల్లా ప్రజల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జన్మదినం వేడుకలకు తిరుపతి జిల్లా నుండి పార్టీలకు అధికంగా అన్ని వర్గాల ప్రజలు నాయుడుకు జన్మదిన వేడుకలు నిర్వహించారు. తెలుగుదేశం బిజెపి. సిపిఐ. సిపిఎం. జనసేన. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. దళిత సంఘాలు సంబంధించిన ముఖ్యమైన నాయకులు హాజరయ్యారు. ఎస్సి వి నాయుడు జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ లు అన్నదాన కార్యక్రమాలు ఆసుపత్రుల్లో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు.

## స్పీడ్ పెంచిన సైకిల్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో సైకిల్ పార్టీ స్పీడ్ పెంచింది తెదేపా సీనియర్ నాయకులు సీకే.బాబు,ఆయన తనయుడు సీకే.సాయిక్రిష్ణా రెడ్డి లు ప్రతి రోజు రెండు డివిజన్లో ప్రచారం చేస్తున్నారు.ఇందులో బాగంగా ఈరోజు 31వ డివిజన్ పరిధిలోని రాం నగర్ కాలనీ నందు సీకే.సాయిక్రిష్ణా రెడ్డి ఇంటింటికీ వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సైకిల్ పార్టీకి రెండు ఓట్లను వేయాలని అభ్యర్థించారు.ప్రజలు కూడా అదే ఆప్యాయంగా చిరునవ్వుతో సాయిక్రిష్ణా రెడ్డి అభివాదం చేస్తున్నారు. ప్రచారంలో దూసుకుపోతున్న సాయిక్రిష్ణ కు వారి సమస్యలను కూడా ప్రజలు విన్నవించు కుంటున్నారు .సైకిల్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని సాయిక్రిష్ణ తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కో ఆప్షన్ సభ్యులు కోలా కిరణ్, మాజీ కౌన్సిలర్ రాజా, నవీన్, ధివ్య, సుదా తదితరులు పాల్గొన్నారు. అనంతరం 35,36 వ డివిజన్ల కు చెందిన తెదేపా బూత్ కార్యాలయాన్ని తెదేపా సీనియర్ నాయకులు సీకే.బాబు, సీకే.సాయిక్రిష్ణా రెడ్డి లు ప్రారంభించారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



కార్వేటినగరం, మేజర్ న్యూస్: కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు . మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

**ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు :** స్థానిక ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భాజపా ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలం లోని పలు పంచాయతీలలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో రెండు రోజుల నుండి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలోని కోగిలి, ఆరూరు, పేరంటాలమిట్ట,వడ్డి కండ్రిగ, గొల్లలనట్టు,ఎల్లూరు గ్రామా లలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ దేశంలో మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ పది సంవత్సరాలుగా మతకల్లోలాలు, విద్వేషాలు లేని పాలన కొనసాగించి, ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ చట్టాన్ని రద్దు చేశారన్నారు. దేశ,రాష్ట్ర అభివృద్ధి ఎన్డీఏ కూటమితోనే సాధ్యమన్న ఆయన భాజపా తిరుపతి పార్లమెంటు అభ్యర్థి వెలగపల్లి వరప్రసాదరావు గుర్తు తామర పువ్వు,తెదేపా గూడూరు అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ గుర్తు సైకిల్ పై మీ అమూల్యమైన ఓట్లను వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు తీపలపూడి మస్తానయ్య,జగదీష్,ఉదయ్,ప్రసన్నకుమార్, చెంగయ్య,చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ శ్రీహరికోట జయ రామయ్య,మండల ఎస్సీ మోర్చా మందా సుధాకర్,రాజేష్ లు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

## రోగులకు పౌష్టికాహారం పంపిణీ

**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో సి.ఆర్.రెడ్డి సంజీవని కార్యక్రమం ద్వారా Dr.జనార్ధన్ రెడ్డి Dr రోహిణి సహకారాలతో ఎయిడ్స్. వ్యాధిగ్రస్తుల జీవన ప్రమాణాలు పెంచడం కోసం. AIDS వ్యాధి బాధితులు 30 మందికి ప్రతినెల పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు శ్రీ సాయి తిరుమల ట్రేడర్స్,కనమర్లపుడి వెంకట కులదీప్ పుట్టినరోజు సంధర్భంగా గూడూరు లోని సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమం లో భోజన వసతిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు రాము, కుమార్ నాయుడు,కోట వెంకటేశ్వర్లు,పోతిరెడ్డి పెంచలయ్య,సంచి మునిప్రసాద్, నాగరాజు,హాస్పిటల్ సిబ్బంది సాయి,కార్య నిర్వాహకురాలు కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# మర్చిపోవద్దు పోలింగ్ తేదీ మే 13

- పోలింగ్ తేదీ గుర్తు చేస్తూ బ్యాడ్జిల పంపిణీ
- నగర పాలక ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమాలు

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తేదీ గుర్తు చేస్తూ నగర పాలక సంస్థ స్వీప్ బృందం నగరంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల కమీషన్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ షన్మోహన్, ఆర్వో, జేసీ పి. శ్రీనివాసులు వారి ఆదేశాలతో స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ మార్గనిర్దేశంలో నగరపాలక స్వీప్ బృందం వినూత్న రీతిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం చిత్తూరు ఫారెస్ట్ వాకింగ్ ట్రాక్ వద్ద, మెసానిక్


బ్యాడ్జీలు పంపిణీ చేస్తున్న మునిసిపల్ సిబ్బంది



ప్రజలకు ఓటు విలువలు తెలియజేస్తున్న దృశ్యం

మైదానం వద్ద మర్చిపోవద్దండి పోలింగ్ తేదీ మే 13 ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయండి" అంటూ పోలింగ్ తేదీ ముద్రించిన బ్యాడ్జిలను వాకర్స్, క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఉదయపు నడక కోసం వచ్చిన వారికి పోలింగ్ తేదీ ముద్రించిన బ్యాడ్జిలను పంపిణీ చేశారు. తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం మెకానిక్ మైదానంలో వేసవి శిక్షణ శిబిరాల్లో ఉన్న క్రీడాకారులకు ఓటు హక్కు ప్రాధాన్యత, ఎథికల్ ఓటింగ్ పై అవగాహన కల్పించారు. కుటుంబ సభ్యుల చేత ఓటు వేయించాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, స్వీప్ అసిస్టెంట్ నోడల్ అధికారి, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, స్వీప్ నోడల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## అవినీతి ప్రభుత్వాన్ని అంతమొందించాలి

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రజలు ఎంతో నమ్మకంతో వైసీపీ పార్టీని గెలిపిస్తే రాష్ట్రంలో అభివృద్ధి కనుమరుగై అవినీతి పెచ్చుమీరి పోయిందని, అలాంటి ప్రభుత్వాన్ని అంతమొందించి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని గూడూరు పట్టణ బిజెపి అధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు వెల్లడించారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని అలగనాథ స్వామి సెంటర్, పెద్ద మసీదు వీధి, గాంధీ బజార్, నల్లజాలమ్మ వీధి , పూల తోట, శివాల వీధి,ప్రాంతాల్లో బిజెపి అర్బన్ మండల పార్టీ అధ్యక్షడు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో ఎన్డీఏ బలపరిచిన తిరుపతి పార్లమెంటు సభ్యుడు వరప్రసాద రావు, గూడూరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్‌ల గెలుపుకు మద్దతుగా ప్రచారం చేశారు. ప్రచారానికి ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అదే విధంగా కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలిచి ప్రధానిగా నరేంద్రమోడీ, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కావాలని శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు .అనంతరం దుకాణాల వద్దకు వెళ్లి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు బాలకృష్ణ నాయుడు మాట్లాడుతూ వైసీపీ పార్టీ వచ్చిన తర్వాత ఎటువంటి అభివృద్ధి లేదని ల్యాండ్ లిక్కర్ సిలికా మాఫియా ఎక్కువైపోయిందని చదువుకున్న యువకులకు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోయారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తిరుపతి బిజెపి ఎంపీ అభ్యర్థి ప్రసాద్ రావు గుర్తు కమలం సునీల్ కుమార్ గుర్తు సైకిల్ పై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో టౌన్ బిజెపి యువ నాయకులు కె దయాకర్, జిల్లా కార్యదర్శి బిందు మహేశ్వర్ రెడ్డి, టౌన్ ప్రధాన కార్యదర్శులు గుంజి శ్రీనివాసరావు, ఈరి బోయిన వెంకటేష్ యాదవ్, ఉపాధ్యక్షులు ఐ సురేష్ బాబు, టౌన్ ఓబీసీ అధ్యక్షులు.కటికాల సురేష్, డాక్టర్ మహేష్ పి చంద్ర, టౌన్ కార్యదర్శి. వైచిట్టి, శివ, నరేంద్ర రాజు, యువ మోర్ఛ శంకర్, విస్తారక్ వెంకట సుధాకర్ రాజు, సీనియర్ బిజెపి నాయకులు.సత్తిరెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## టీడీపీ నేతల ఎన్నికల ప్రచారం

**దొరవారిసత్రం మేజర్‌న్యూస్ :** ఏకొల్లు గ్రామపంచాయతీ పరిధిలోని దొరవారిసత్రం గ్రామంలో, మరియు మండల కేంద్రంలో ఉమ్మడి తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ ని తిరుపతి పార్లమెంటు బిజెపి పార్టీ బలపరుస్తున్న ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ ల గెలుపు కోసం తెలుగుదేశం పార్టీ నేతలు కరపత్రాలతో ఎన్నికల ప్రచారం సాగించారు.ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం అభ్యర్థి గెలుపు కోసం మీ విలువైన ఓట్లను సైకిల్ గుర్తుపై వేయాలని ఓటర్లకు తెలియజేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలంటే మనందరం తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని తెలియజేస్తూ ప్రచారం సాగించారు ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందజేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి గుర్తు సైకిల్ ఎంపీ అభ్యర్థి గుర్తు కమలం అని తెలుపుతూ ఈ రెండు గుర్తులకు ఓటు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు ముప్పాళ్ళ శ్రీహరి రెడ్డి, మాజీ సర్పంచులు యాగాని కృష్ణమూర్తి, బందిలి రాఘవయ్య,మాజీ ఎంపీటీసీ బందిలి, ఉదయ్ కుమార్,గోపాల్ రెడ్డి, సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ద్రావిడ విశ్వవిద్యాలయానికి ఐఎస్ఓ సర్టిఫికేషన్



**గుడిపల్లి, మేజర్ న్యూస్:** ద్రావిడ విశ్వవిద్యాలయానికి మొట్ట మొదటి సారిగా ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్ ఫెడరేషన్ నుండి ఐఎస్ఓ సర్టిఫికేషన్ పొందినట్లు వర్సిటీ ఉపకులపతి ఆచార్య కొలకలూరి మధు జ్యోతి తెలిపారు. ఈ ఐఎస్ఓ సర్టిఫికేషన్ నేషనల్ అసెస్మెంట్ మరియు అక్రిడిటేషన్ కౌన్సిల్ (నాక్) ద్వారా మూల్యాంకనం మరియు అక్రిడిటేషన్ ప్రక్రియలో కీలకమైన పరిణామమని తెలిపారు. విశ్వవిద్యాలయంలోని సౌకర్యాలు నాణ్యమైన విద్యా సేవలను అందించడంలో మరియు నాణ్యమైన పర్యావరణ నిర్వహణ వ్యవస్థలను నిర్వహించడంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని ఈ ఐఎస్ఓ సర్టిఫికేషన్ ద్వారా సూచిస్తుందని అన్నారు. ఐఎస్ఓ సర్టిఫికేషన్ ప్రక్రియలో విద్య నాణ్యత బోధనా మరియు బోధ నేతల సిబ్బంది మౌలిక సదుపాయాలు నమోదు మరియు గ్రాడ్యుయేషన్ రేట్ల తో సహా విశ్వవిద్యాలయంలోని వివిధ అంశాల సమగ్ర ఆడిట్ ఉంటుందన్నారు. గత రెండు నెలల ఆడిటింగ్ ఏజెన్సీ కే వి కఖ్ ఎ సర్టిఫికేషన్ సర్వీసెస్, నోయిడా విశ్వవిద్యాలయం యొక్క క్లెయిమ్లు మరియు పత్రాలను ధృవీకరించడానికి ఒక ఆడిట్ ను నిర్వహించిందన్నారు. వర్సిటీకి న్యాక్ అక్రిడిటేషన్ సాధించడంలో ఐఎస్ఓ సర్టిఫికేషన్ కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. వర్సిటీకి రెండవ సారి న్యాక్ అక్రిడిటేషన్ దరఖాస్తుకు కొన్ని వారాలు గడువు మాత్రమే ఉందని, ఐఎస్ఓ సర్టిఫికేషన్ గ్రేడ్ ను మెరుగుపరచడంలో వర్సిటీకి సహాయం చేస్తుందని అన్నారు. ఈ ధ్రువీకరణ ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్ మరియు న్యాక్ అక్రిడిటేషన్ కోసం సమర్పించబడిన డేటాకు విశ్వసనీయతకు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య టి అనురాధ, రిజిస్ట్రార్ ఆచార్య ఏ కే వేణుగోపాల్ రెడ్డి, వర్సిటీ ఐక్యూఏసీ డైరెక్టర్ ఆచార్యకే శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు

## శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వైయస్సార్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించిన ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉషా శుక్రవారం ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన చక్రాల ఉషాకి వారి అనుచరులకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కండువా కప్పి సాధారణంగా వైయస్సార్ పార్టీ లోకి ఆహ్వానించారు. ముందుగా వైయస్సార్ సర్కిల్ నుండి సామాను శ్రీధర్ రెడ్డి. కాసురం బాలాజీ . పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భారీ ర్యాలీగా ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా బజ్జుల కుటుంబాన్ని నమ్ముకున్న నాకు అనునిత్యం వారి నుండి అవమానాలు ఎదురైనాయని, కానీ నేను ఏపార్టీలో ఉన్న నీటుగా పనిచేస్తానని అందులో భాగంగా అవమానం జరిగిన చోట ఉండలేక ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బొజ్జల సుధీర్ అపరిచితుడు లాంటివాడని అవసరాలను బట్టి ఊసరవెల్లి రంగులు మారుస్తూ ఉంటారని ఈ విషయం తెలుగుదేశం పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసని కానీ వాళ్లు కూడా త్వరలోనే వైకాపాలో చేరుతారని తెలిపారు. శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే బిఎఫ్ మసూజన్ రెడ్డి ఆర్రెడీ గెలిచి పోయారని గత మెజార్టీ కంటే ఈసారి ఎక్కువ మెజార్టీ వచ్చే విధంగా నా సర్వశక్తుల పనిచేసి మదన్నను రికార్డు మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, గుమ్మడి బాలకృష్ణయ్య,బర్రి హేమ భూషణ్ రెడ్డి, ఉన్నం వాసు నాయుడు, కూనాటి రమణయ్య యాదవ్, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సిరాజ్ భాష, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిట్టి వేలు జయ గోపాల్, బుజ్జి రెడ్డి, నందా, పటాన్ ఫరీద్, గోరా భాష, రవి, అమన్ భాష,పులి రామచంద్ర, శంకరయ్య, జనార్ధన్ యాదవ్ వడ్ల తంగల బాలాజీ, సుబ్బరాయుడు, పీఎం చంద్ర, శీను, గఫూర్, రామచంద్ర రెడ్డి,కంచి గురవయ్య,చందమామల కోటయ్య,చుక్కల కిరణ్, సుమతి, సాగర్ బి, షర్మిల ఠాగూర్, ప్రమీల, వనజమ్మ, పద్మజ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

# బృందమ్మ సమక్షంలో టీడీపీలో చేరిక

## - సుధీర్ రెడ్డి గెలుపు లక్ష్యం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి గెలుపుకు మేమంతా సిద్ధంగా ఉన్నామంటూ కరకం బాడి పంచాయతీ చైతన్యపురం, గుండాల కాలువా, సి.ఆర్ నగర్ గ్రామస్తులు వైసిపి పార్టీ వీడి టిడిపిలో చేరారు. స్థానిక కె. నాగేశ్వర్ రావు, పి.పాండు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బొజ్జల బృందమ్మ, అన్న రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. బొజ్జల బృందావనం మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి పాలన పారదోలాలంటే కచ్చితంగా ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని అలాగే శ్రీకాళహస్తి నియోజకవర్గం చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా మహిళలకు స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా టిడిపి ప్రభుత్వాన్ని ఆదరించాలని బొజ్జల సుధీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో విజయం సాధించేలా ప్రతీ ఒక్కరికీ కృషీ చేయాలని బృందమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఎంజి రెడ్డి, యువ నాయకులు పవన్ రెడ్డి, ముత్తు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భావితరాల సంక్షేమం కోసం టీడీపీని ఆదరించండి : ప్రతిమ



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** భావితరాల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని గురజాల ప్రతిమ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం నగరంలోని 5, 40, 41 డివిజన్ల పరిధిలోని గజానన్ పోలీస్ కాలనీ, విజయనగర్ కాలనీ, కామేశ్వర నగర్, మొరగానపల్లి, తోట పాలెం, గాంధీ రోడ్డులలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ సతీమణి గురజాల ప్రతిమ ఉమ్మడి పార్టీల నేతలతో కలిసి ప్రజాగలం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో బ్రాహ్మణ కాండము సృష్టించే రాక్షస పాలనకు చరమగీతం పాడేందుకు మే 13న ఉమ్మడి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు గురజాల జగన్మోహన్, దగ్గు మల్ల ప్రసాదరావులకు సైకిల్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఉమ్మడి మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మురగా, డివిజన్ ఇన్చార్జులు శ్రీనివాసులు, శ్రీమన్నారాయణ, నేతలు తారాపతి, అమర్నాథ్, హరిబాబు, కిరణ్ కుమార్, కన్నియ్యప్ప, లీలావతి, షన్ముగం, జనార్ధన్, దున్ను, వినాయకం, రమణ, వెంకటేష్, జయ కుమార్, నిశాంత్, సుందర్ ఉమ్మడి పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు అపార నష్టం

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట మండలం కేంద్రంలో గాలి బీభత్సం సృష్టించింది. శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభమైన వాన గాలి తోడవడంతో గాలివానకు టమోటా, అరటి, బీన్స్, మామిడి తోటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయి. వర్షంతో పాటు వడగల్లు వాన కురవడంతో మామిడి తోటలోని కాయలు నేలపాలు అయినాయి. దాదాపుగా గంటపాటు కురిసిన భారీ వర్షానికి వాతావరణం చల్లబడింది. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలవడంతో టమోటా, క్యాబేజీతోటాలని దెబ్బతిన్నాయి. వి.కోట పట్టణంలోని రహమత్ నగర్ దాసార్లపల్లి గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు దెబ్బ తినడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం నెలకొంది. గత నెల రోజులుగా ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలు వర్షంతో కాస్త ఊరట చెందారు.





# మాజీ కౌన్సిలర్ బాలాజీ టీడీపీలో చేరిక

**పలమనేరు, మేజర్‌న్యూస్:**

స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయ ంలో శుక్రవారం ఉదయం మాజీ కౌన్సిలర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కాంగ్రెస్, వైసీపీ నాయకుడు ఏరుగుత్తి బాలాజీ ఆధ్వర్యంలో పలువురు మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ పార్టీకండువా వేసి సాధారణంగా ఆహ్వానించారు. మాజీ కౌన్సిలర్ ఏరుగుత్తి బాలాజీ మాట్లాడుతూ... జరగబోయే ఎన్నికల్లో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి గెలుపుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఆయనను అత్యధిక మెజార్టీరావడానికి ముఖ్య భూమిక పోషిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సోమశేఖర్ నాయుడు, దీపికా కృష్ణమూర్తి, భాస్కర్ యాదవ్, మురళీకృష్ణ, రూపేష్, బిఆర్‌సి కుమార్, భాస్కర్, సుదర్శన్ బాలాజీ, గిరి, నాగరాజ్, ఖాజా, లోకేష్ పాల్గొన్నారు.



# జోరుగా వెంకటేగౌడ ప్రచారం

**గంగవరం, మేజర్‌న్యూస్:** మండలంలోని కీలపల్లి గ్రామ పంచాయతీకి చెందిన జేఆర్ కొత్తపల్లి గ్రామం నందు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.వెంకటేగౌడ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నాగిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రతిఇంటిగడపకు పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసివెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జగనన్న నాయకత్వంలో స్థానికంగా వెంకటేగౌడ చేసిన అభివృద్ధి పనులు గురించి, సంక్షేమం గురించి వివరించడం జరిగింది. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు ఒకటి ఎమ్మెల్యేకి, రెండోది ఎంపీకి వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# విజయ్ శ్రీ విజయం ఖాయం : ఎస్సీవి

## - ఘనంగా ఎస్సీవి జన్మదిన వేడుకలు
## - జీలపాటూరు, పెళ్లకూరు, అర్ధమాలలో టీడీపి ప్రచారం
## - ముఖ్య అతిధులుగా పాల్గొన్న నెలవల, పరసా

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న నెలవల విజయ్ శ్రీ విజయం ఖాయమని టీడీపి నాయకులు ఎస్సీవి నాయుడు అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని జీలపాటూరు పంచాయతీ నందు ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కందమూడి శివకుమార్ ఆధ్వర్యంలో, పెళ్లకూరు పంచాయతీ నందు పేరం బ్రదర్స్ ఆధ్వర్యంలో, అర్ధమాల పంచాయితీ నందు పాలచూరు సుబ్బరామయ్య ఆధ్వర్యంలో టిడిపి ఇంటింట ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరసా వెంకటరత్నం హాజరయ్యారు. నాయకులు ఎస్సీవి నాయుడు మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి ఉమ్మడి శాసనసభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నెలవల విజయ్ శ్రీకి సైకిల్ గుర్తుపై ఓటేసి తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం ఉమ్మడి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెలగపల్లి వరప్రసాద్ కి కమలం పువ్వు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు సంచి కిష్టయ్య, బిజెపి మండల అధ్యక్షులు గోగుతట్టు మురళి , టిడిపి నాయకులు దామెర ప్రసాద్ నాయుడు, నూతలపాటి ప్రసాద్ నాయుడు, తాళ్ల యుగందర్ గౌడ్, హరి నాయుడు, పునబాక పోలయ్య, బెన్నీ, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బొప్పరాజు పల్లిలో జోరుగా వైసీపీ ప్రచారం

**- చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని భారీ మెజారిటీ గెలిపించుకోవాలి**

**- రామచంద్రపురం మండల వైకాపా అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైసిపి మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం బొప్పరాజు పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ప్రతి ఇంటిలో ఆయనకు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. మోహిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన అభివృద్ధి కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితే ఆంధ్ర రాష్ట్ర లోఅభివృద్ధి సంక్షేమం కొనసాగుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు అనుప్పల్లి పంచాయతీ సర్పంచ్ సాంబ యాదవ్, కానాల శంకర్ రెడ్డి, అప్పన మోహన్ రాయల్, కానాల మునికృష్ణారెడ్డి, అనుప్పల్లి పంచాయతీ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు సతీష్ రెడ్డి, బండి ఎర్రమరెడ్డి, అనుప్పల్లి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు దేవ రాజులురెడ్డి, బాబు రెడ్డి, మార్కొండ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వైకాపా నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఓడిపోతామని భయంతోనే కూటమిపై దుష్ప్రచారం

**వైసీపీకి అధికారులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారు**

**కూటమి లీగల్ సెల్ మండిపాటు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్‌డిఏ కూటమి కార్యకర్తలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డివిజన్లో ప్రచారంలో అడ్డుకోవడం తాము ఓడిపోతామన్న భయంతోనే అడ్డంకులు సృష్టిస్తున్నారని, అలాగే వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన లీగల్ సెల్ నాయకులు ఎవరో బయటనుంచి వ్యక్తులు వచ్చి తిరుపతిలో విధ్వంసాన్ని చేస్తున్నారని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అని తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ నాయకులు దివాకర్, లక్ష్మణ్, వేణు గోపాల్ తెలిపారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికలలో పాల్గొనడానికి దేశంలో ఎక్కడి నుంచి అయినా పోటీ చేయవచ్చునని, అది రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని అన్నారు. ఎవరికీ రాజ్యాధికారం శాశ్వతం కాదని ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. తిరుపతిలో కొంతమంది అధికారులు అధికార పార్టీకి సొత్తులుగా వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు. పది రోజుల్లో వైఎస్ఆర్సిపికి సమాధి కడతారని, చంద్రబాబు ఎన్నికల అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి కానున్నారని జనసేన పార్టీ లీగల్ సెల్ నాయకులు తెలిపారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన పోలీసులు అధికార పార్టీకి కుమ్ము కొస్తున్నారని ఆరోపించారు. అధికారులను అడ్డుపెట్టుకొని గెలవాలని వైఎస్ఆర్సిపి చూస్తోందని అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కకు పెట్టి జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగాన్ని అమలు పరుస్తున్నారని వారు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ విలేకరి సమావేశంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ నాయకులు శ్రీహరి, వెంకటరమణ, కంచి శ్యామల, అమర నారాయణ, లక్ష్మణ్, సుమన్, శివ, విజయకుమార్ పాల్గొన్నారు.



# అవినీతికి కేరాఫ్ భూమన

**ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు**



జనసేన నాయకులు కొండా రాజ బాబు నాయకత్వంలో ఆ పార్టీ చేరుతున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన తనయుడు అభినయ్ రెడ్డిలు అరాచకాలను ప్రజలు తిరస్కరించడం ఖాయమని తెలుగుదేశం... బిజెపి బలపరుస్తున్న జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ప్రతిపనిలో కమీషన్ తీసుకుని వేల కోట్ల రూపాయలు తండ్రీ, కొడుకులు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. జనసేన నాయకులు కొండా రాజ బాబు నాయకత్వంలో ప్రగతినగర్ కు చెందిన రాజ, దిలీప్, నందిని, రవితేజ లతో పాటు వంద మంది పార్టీలో చేరారు. వీరికి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పార్టీ కండువా కప్పి జనసేనలోకి ఆహ్వానించారు. అధికారాన్ని కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డిలు గుప్పిట్లో పెట్టుకుని అరాచకాలు తిరుపతిలో సృష్టించారని ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తిరుపతి అభివృద్ధికి తీసుకురాలేదని ఆయన చెప్పారు. మున్సిపల్ కార్పోరేషన్ ఫిక్స్‌డ్ డిపాజిట్ 40కోట్లు, గంగమ్మ గుడికి చెందిన పదికోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ ను పూర్తిగా డ్రా చేసి కమిషన్ ల రూపాయంలో తండ్రి కొడుకులు బొక్కేశారని ఆయన ఆరోపించారు. వీరి అవినీతిని సొంత ప్రభుత్వమే అడ్డుకుందని ఆయన చెప్పారు. టిటిడి ఖజానా నుంచి ఒక శాతం నిధులు తిరుపతి అభివృద్ధి పేరిట కొట్టేయాలని కరుణాకర్ రెడ్డి చూస్తే రాష్ట్ర దేవాదాయ శాఖ అభ్యంతరం వ్యక్తం చేసి నిలుపదుల చేసిందని ఆరణి శ్రీనివాసులు తెలిపారు. అలాగే వేలకోట్ల రూపాయలు దోచుకున్న టిడిఆర్ బాండ్ల ను తాత్కాలికంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిలుపదల చేయడం భూమన కుటుంబ అవినీతికి నిదర్శనమని ఆయన ఆరోపించారు. కొడుకు అభినయ్ రెడ్డి గెలుపుకు టిటిడి ఛైర్మన్ పదవిని అడ్డంపెట్టుకుని పనిచేస్తున్నాడని ఆ పదవి నుంచి తొలగించాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తే టిటిడి ఉద్యోగులకు ఎన్డీఏ కూటమి వ్యతిరేకమని అసత్య ఆరోపణలు కరుణాకర్ రెడ్డి ప్రచారం చేశాడని ఆయన మండిపడ్డారు. రెండు నెలలుగా టిటిడి ఉద్యోగులు పెరిగిన జీతం అందుకున్నది నిజమా కాదో...కరుణారెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు.

# ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

**- టీడీపీతోనే యువతకు, అన్ని వర్గాలకు న్యాయం -డాలర్స్ దివాకర్ రెడ్డి**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** టిడిపితోనే యువతకు,అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి స్పష్టం చేశారు.టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తరుపున డాలర్స్ దివాకర్ రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం పేరూరు, పైడిపల్లి పంచాయతీలో ప్రచారంకి వచ్చిన దివాకర్ రెడ్డికి టిడిపి, జనసేన నాయకులు, అభిమానులు గజమాలతో సత్కరించి అపూర్వ స్వాగతం పలికారు. ప్రతీ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ ,ఆత్మీయంగా పలకరిస్తూ ఈ వైసీపీ అరాచకాలు నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవలసిన బాధ్యత,ఆవశ్యకత గురించి వివరిస్తూ... ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, టిడిపితోనే యువతకు,అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని కనుక మనమంతా సైకిల్ గుర్తుకు ఓటు వేసి, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని, చంద్రగిరిఎమ్మెల్యేగా పులివర్తి నాని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేరూరు అధ్యక్షులు శ్రీనివాసులు, రూరల్‌మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, నాయకులు దుర్వాసులు రెడ్డి, లక్ష్మీపతి, రవి, జ్ఞానేశ్వర్, నటరాజ, కిషోర్, లక్ష్మీ ప్రసన్న, కిరణ్, ఉంగరాల రవి, పైడిపల్లి భాను ప్రతాప్ రెడ్డి, బాల యాదవ్, రాందాస్ యాదవ్, రాయల్, సుబ్బు యాదవ్, అశోక్ రెడ్డి, రామచంద్రయ్య టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 5, 6 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోండి

**- కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి**

**శాంతిపురం, మేజర్‌న్యూస్:**

సార్వత్రిక ఎన్నికలు -2024 నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బందికి, అత్యవసర శాఖలో పనిచేసే ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల శాఖలు, వీడియోగ్రాఫర్లు, డ్రైవర్లు వారి ఓటు హక్కుని ఈ నెల 5, 6వ తేదీలలో వినియోగించు కోవచ్చునని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు-2024కు సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని, ఈ నేపథ్యంలో జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి సంబంధించి ప్రతి నియోజకవర్గ పరిధిలో ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ఫెసిలిటేషన్ కేంద్రాల లో ఉ.9.30 నుండి సా.6 గం వరకు ఓటు హక్కు వినియోగించు కోవాలని తెలి పారు. 175-కుప్పం నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు విధిగా 1.ఎపిక్ ఐ డి(ఓటరు కార్డు) 2. ఆదార్ కార్డ్ మరియు ప్రభుత్వం చే జారీ చేయబడ్డ ఇతర గుర్తింపు కార్డులు.3. ఎన్నికల విధులకు కేటాయిస్తూ ఇచిన ఉత్తర్వుల కాపీలను తీసుకు వెళ్ళాల్సి ఉంటుందని తెలిపారు.

# రోజాపై వ్యతిరేకతతోనే పార్టీ వీడుతున్నాం

**- మా సమస్యకు అధిష్టానం పరిష్కారం చూపలేదు**

**- కార్యచరణ తర్వాత టీడీపీలో చేరిక**

**- మీడియాతో రెడ్డివారి చక్రపాణి రెడ్డి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పార్టీకి విధేయులు గా ఉంటూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న తమను ఇబ్బందులకు గురి గురి చేస్తున్న రోజాపై వ్యతిరేకతతోనే పార్టీ విడుతున్నామని, జగన్ అన్న, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్న తమకు అభిమానం అని, తమను ఇబ్బందులు సృష్టించి అణిచివేతకు గురి చేస్తున్న రోజాతో కలిసి పని చేయలేక వ్యతిరేని పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామాలు చేస్తున్నామని శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగిరి నియోజకవర్గం సంబంధించిన ఐదు మండలాలకు సంబంధించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు రాజీనామాలు చేస్తున్నామని ప్రకటించి, ఆదివారం తమకు అండగా ఉన్న అనుచరు లతో సమావేశమై తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. 2014, 2019 ఎన్నికల్లో రోజా గెలుపు కోసం కృషి చేస్తే నేడు ఆమె నియంత్ర ధోరణితో వ్యవహరించడంతో మనసును చంపుకోలేక, ఆమె ప్రవర్తనతో విసుకుచెంది ప్రశ్నించడంతోనే తమపై అణిచివేత ధోరణి ప్రదర్శించిందన్నారు. ఐరన్ లెగ్ పేరుగాంచిన ఎమ్మెల్యే రోజాను కష్టపడి ఎన్నికల్లో పనిచేసే గెలిపించి గోల్డెన్ లెగ్ చేసింది తామేనని, ఈరోజు రోజా తన కుటుంబ సభ్యులను వెంటబెట్టు కొని నగిరి నియోజకవర్గంలో దోచుకుంటు న్నార న్నారు. ఓట్ల కోసం ప్రజల వద్దకు వెళితే వారి ప్రశ్నలు తట్టుకోలేక, నమ్ముకున్న వారిని ఒప్పించలేక పార్టీకి రాజీనామా చేస్తున్నామన్నారు. జడ్పిటిసి మురళీధర్ రెడ్డి, ఎంపిటిసి లక్ష్మీపతి రాజు మాట్లాడుతూ వడమాల పేట మండ లంలో రెండువేల ఎక రాల డీకేటి భూమి ఉందని, ఏపీఐఐసీ చైర్మన్‌గా రోజా ఏ కంపెనీ తీసుకురాక పోగా ఆ భూములను టిటిడికి దారాదత్తం చేసిందన్నారు. 12 ఎకరాల భూదానం, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల్లో, పోస్టింగుల్లో ఇలా అన్నింటిలో కోట్ల రూపాయల కమిషన్లను రోజా తీసు కుందన్నారు. ఈ ఆరోపణలపై కానిపాకంలో ప్రమా ణానికి రోజా రావాలని సవాల్ విసిరారు. నగిరి నియోజకవర్గం బాగుపడాలంటే రోజాను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఆదివారం అనుచరులతో పెద్ద ఎత్తున కార్యచరణ సమావేశం నిర్వహించి తెలుగుదేశం పార్టీలో చేరికలకు నిర్ణయాలు తీసు కుంటామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రెడ్డివారి భాస్కర్ రెడ్డి, విజయ, సర్పంచులు జయమ్మ, సంపూర్ణ, జయచంద్రారెడ్డి, మనోహర్ నాయుడు, ప్రభాకర్ నాయుడు, సరోజమ్మ, ప్రసాద్ నాయుడు, నాగ భూషణం రాజు, మురళి నాయుడు పాల్గొన్నారు.



## మైనార్టీలు తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బొజ్జల కుటుంబానికే సాధ్యం అని శ్రీకాళహస్తి మైనారిటీ నాయకులు తెలిపారు. 32 వవార్డ దర్గామిట్ట బాలాజీ లైన్‌లోని మైనారిటీ నాయకులు అమీర్ మేస్త్రి వారు వారి వర్గీలు జనసేన బిజెపి ఉమ్మడి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సమక్షంలో దాదాపుగా 100 కుటుంబాలు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


తెలుగుదేశంలో చేరుతున్న మైనారిటీ నాయకులు



## తెలుగుదేశం పార్టీ ప్రచారంలో బజ్జల సుధీర్ రెడ్డి

**బొజ్జల గెలవాలి - శ్రీకాళహస్తి వెలగాలి**

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:** మండలం వేలావేడు, పోలి, వాంపల్లి, భీమవరం, గంగళపూడి గ్రామలలో ఎన్నికల ప్రచారం శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ–జనసేన–బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ ఒక స్థిర నిర్ణయంతో ఉన్నారు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీని ఇంటికి పంపించాలి. తెలుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు. గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో ఉంది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాజు గ్లాస్‌కు ఓటు వేయండి

**- ఇంటింట ప్రచారంలో మునిరామయ్య పిలుపు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆరణి శ్రీనివాసులు గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ముని రామయ్య పిలుపునిచ్చారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం 17వ డివిజన్ పరిధిలోని 158, 159, 160 బూత్ పరిధిలోని ఎల్లప్ప రెడ్డి క్వార్టర్స్, గోపాల రాజు కాలనీ, ఆర్ సి రోడ్డు ప్రాంతాలలో పర్యటిస్తూ వరుస నెంబర్ 3 పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపికి చెందిన నాయకులు ముని, జయచంద్ర, సంపత్, చిన్నబ్బా, మల్లీశ్వరి, నీలిమ, సిందూజ, కవిత, గంగాదేవి, దేశమ్మా, మహీంద్రా, పరమధామ, జనసేన బాలాజీ పాల్గొన్నారు.


ఇంటింటి ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు మునిరామయ్య

## టీడీపీకి బ్రాహ్మణ మహిళ విరాళం

**రామకుప్పం, మేజర్‌న్యూస్:** రామకుప్పం పట్టణానికి చెందిన బ్రాహ్మణ మహిళ హరిణి టీడీపీకి రూ.10000 లు విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని రామకుప్పంలో జరిగిన కుటుంబ సాధికార సారథుల సమావేశంలో ఆమె ఎమ్మెల్సీ గౌని శ్రీనివాసులకు అందజేశారు. టిడిపి పాలనలో కుల మత భేదాలు లేకుండా అందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాయని అందుకే తాను పార్టీకి విరాళం అందచేశానని ఆమె తెలిపారు రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కూడా టిడిపికి అండగా నిలిచి గెలిపించాలని ఆమె కోరారు.



## పత్రికా స్వేచ్ఛను ప్రతి ఒక్కరూ గౌరవించాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పత్రిక స్వేచ్ఛను ప్రతి ఒక్కరు గౌరవించాలని వైకాపా రాష్ట్ర కార్యదర్శి పేటధనం జయల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లాడారు. సమాజంలో ప్రభుత్వ బాధ్యతలను గౌరవంగా గుర్తుచేస్తూ, ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా, సమాజ హితం కోసం పని చేస్తున్న పాత్రికేయులు అందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నిజాన్ని నిర్భయంగా రాస్తూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా నడుచు కుంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకున్న పాత్రికేయ లందరికి శుభాకాంక్షలు తెలిపారు.

# వైకాపా దోపిడీని అరికట్టాలంటే గాజుగ్లాసుకు ఓటు వేయాలి

**- మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలలో బిజెపి తెలుగుదేశం బలపరిచిన ఎన్డీఏ కూటమి జన సేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును గెలిపించాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం 24వ వార్డు ఇంద్ర నగర్ పరిధిలో క్లస్టర్ ఇంచార్జి బుల్లెట్ రమణ ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ మే 13న జరిగే ఎన్నికల్లో వరుసు నెంబర్ 3పై మీ అమూల్యమైన ఓటును వేసి ఆరణి శ్రీనివాసులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సుగుణమ్మ మాట్లాడుతూ ఆధ్యాత్మిక తిరుపతి నగరంలో వైసిపి భూ దందాలు, గంజాయి అమ్మకాలు అరికట్టాలంటే గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి ఆరణి శ్రీనివాసులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. తిరుపతిలో అభివృద్ధి జరిగింది అంటే అది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంలో మాత్రమేనని తెలిపారు. మాస్టర్ ప్లాన్ రోడ్డు పేరుతో టిడిఆర్ బండ్లులో వందల కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చిట్టి బాబు, యూనిట్ ఇంచార్జి రాజారాం, మేడికుర్తి విశ్వనాథం రాణెమ్మ, అరుణమ్మ, సరళ, లలితమ్మ, గంగు, రాణి, వార్డు జనసేన నాయకులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

## వైసీపీ నుంచి టిడిపిలోకి భారీ చేరికలు

**ఎన్డీఏ ప్రభుత్వంతోనే శెట్టిపల్లి అభివృద్ధి సాధ్యం: - సుగుణమ్మ వెల్లడి**


నాయకులతో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** అభివృద్ధిని కాంక్షించే ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతో శెట్టిపల్లి అభివృద్ధి సాధ్యమని సుగుణమ్మ వెల్లడించారు. శెట్టిపల్లికి సంబంధించిన మాజీ ఎంపీటీసీ బాలమురళి కృష్ణ, ఉప సర్పంచ్ రామకృష్ణ తో పాటు సుగుణమ్మ ఆధ్వర్యంలో వైయస్ఆర్సీపీకి చెందిన నాయకులు 50 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. శుక్రవారం సుగుణమ్మ నివాసంలో భరత్ రాయల్, వేణు, గంగాధరం, పాపయ్య, గోపి, పెద్ద రాయుడు, విష్ణు, వినిత్ కుమార్‌తో పాటు పార్టీలో చేరిన నాయకులకు తెలుగుదేశం పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుగుణమ్మ మాట్లాడుతూ వైసీపీ పార్టీపై ప్రజల వ్యతిరేకత ప్రారంభమైందని, దీనికి నిదర్శనం ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్న నాయకులు బట్టి చెప్పచ్చు అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్ డి ఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు.

## వైసీపీ గెలుపు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం అభివృద్ధికి మలుపు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** వైసిపి గెలుపు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ అభివృద్ధికి మలుపు అని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి కృపా లక్ష్మి ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఎర్రమరాజు పల్లి పంచాయతీలో ప్రచారం నిర్వహించారు ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాల అందిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కృపా లక్ష్మిని ఎంపీ అభ్యర్థి రెడ్డప్పను గెలిపించాలని ఓటర్లని కోరింది. అనంతరం ఆమె మాట్లాడుతూ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం తన తండ్రి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి చేసిన అభివృద్ధి ఎవరు చేయలేదన్నారు. నాకు ఒక అవకాశం ఇస్తే నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేస్తామని కార్యకర్తలు సూచించారు. జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు తిరిగామలు కావాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి చేస్తే మరెన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతుందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శేఖర్ రాజు, ఎంపీపీ లతా బాలాజీ, అభ్యర్థి చెల్లెలు ఇందిరా ప్రియదర్శిని, సర్పంచులు అరోహెరెడ్డి చిన్న ప్ప రెడ్డి ధనంజయవర్మ, ఎంపిటిసి సభ్యులు రాధికా ధనంజయ రెడ్డి , వైయ స్సార్ పార్టీ నాయకులు వరాలు, శేషాద్రి, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## లోకేష్‌ను కలిసిన కిరణ్ రాయల్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను జనసేన తిరుపతి ఇన్చార్జి కిరణ్ రాయల్ శుక్రవారం చంద్రగిరి క్యాంపు సైట్లు మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతిలో కూటమి అభ్యర్థులను గెలుపుకు కృషి చేయాలని, రానున్నది ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అని, భారీ మెజారిటీతో గెలిపించేందుకు పనిచేయాలని లోకేష్ సూచించారు.


నారా లోకేష్‌తో కిరణ్ రాయల్

## జనసేన అభ్యర్థి గెలిపే ధ్యేయం

**- ఇంటింట ప్రచారంలో టిడిపి సింగంశెట్టి సుబ్బరామయ్య పిలుపు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపే ధ్యేయంగా టిడిపి నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం భవాని నగర్‌లో టిడిపి 34వ డివిజన్‌లో 112, 113, బూత్‌ల్లో ఇంచార్జి మునిశేఖర్ రాయల్, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య ఆధ్వర్యంలో టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు కరపత్రాలు పంచుతూ అందరూ గాజుగ్లాస్ గుర్తుకు ఓటు వేసి జనసేన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో భూకబ్జాలు, దౌర్జన్యాలు భూ ఆక్ర మణలు రౌడీయిజం నశించాలంటే రానున్న ఎన్నికలలో ఆరణి శ్రీనివాసులును గెలిపించాలని అభ్యర్థించారు. టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో తిరుపతి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందడంతో పాటు ప్రజల భవిష్యత్తులో మరింత మార్పు వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో 34వ యూనిట్ ఇంచార్జ్ జి.సురేష్ కుమార్ బూత్ కన్వీనర్లు ప్రకాష్, ప్రసాద్, గోపి, యుగంధర్, జనసేన నాయకులు బాలాజీ, శివ, 34 వార్డు తెలుగుదేశం, జనసేన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.


కరపత్రాలు పంచుతూ ప్రచార నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

## విజయానంద రెడ్డి అనుచరులు దాడికి పాల్పడడం చాలా బాధాకరం...

**- ఎస్సీ, ఎస్టీ నాయకులు పున్నాక సురేష్**



**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు అనుచరులపై వైఎస్ఆర్సిపి పార్టీ చిత్తూరు నియోజకవర్గ అభ్యర్థి విజయ నంద రెడ్డి అనుచరులు దాడికి పాల్పడడం చాలా బాధాకరమని దీనినీ తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్సీ ఎస్టీ నాయకులు పున్నాకు సురేష్ అన్నారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో సురేష్ మాట్లాడుతూ విజయానంద రెడ్డి ఓడిపోతామని భయంతో టిడిపి ఎంపీ అభ్యర్థి అనుచరులపై దాడికి పాల్పడ్డారని, వైయస్సార్ ప్రభుత్వంలో ఆరాచకాలు ఎక్కువైనాయని వాటికి చరమగీతం పాడటానికి ఎస్సీ ఎస్టీలు ఓటు రూపంలో బుద్ధి చెప్పాలన్నారు. విజయానంద రెడ్డి నీ రౌడీయిజం ఉంటే మీరెడ్లపై చూపించుకో మా ఎస్సీ ఎస్టీల పైన కాదు అని, చిత్తూరులో విజయానంద రెడ్డిని విజయం లేకుండా చిత్తుచిత్తుగా ఓడించాలని ఎస్సీ ఎస్టీ ప్రజలకు సురేష్ పిలుపునిచ్చారు. విజయనంద్ రెడ్డి పై 18 ఎర్రచందన కేసులు ఉన్నప్పటికీ జగన్మోహన్ రెడ్డి సీటు ఇచ్చి ప్రోత్సహించడం బాధాకరమన్నారు. జరిగిన సంఘటనపై రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీలు రాస్తారోకోలు, ధర్నాలు చేసే వాళ్ళమని అయితే ఎలక్షన్ కోడ్ ను గౌరవించి ఓపికతో ఉన్నామని దీనిపైన ఎలక్షన్ ఈసికి ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు వెంకటాద్రి, వెంకటేష్, రవి ప్రసాద్, ధనరాజ్ , సునీల్, మోహన పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన జనసేన పరిశీలకులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చంద్రగిరి పర్యటనలో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను తిరుపతి ఎన్నికల పరిశీలకులు కూరగాయల లక్ష్మీపతి శుక్రవారం పుష్ప గుచ్చింది అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతిలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులను లోకేష్ కి వివరించారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుకు అందరి సమన్వయంతో కృషి చేయాలని లోకేష్ చెప్పారు. ఎండి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, అనంతపురం అర్బన్ నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్ లోకేష్‌ను కలిశారు.



## ఈతకెళ్లి బాలుడి మృతి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ఈత కోసం వెళ్ళిన బాలుడు ప్రమాదవశాత్తు బావిలోనే మునిగి మరణించిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. పుంగనూరు అగ్నిమాపక కేంద్ర అధికారి సుబ్బరాజు కథనం మేరకు అన్నమయ్య జిల్లా మదనపల్లి పరిధిలోని బసిని కొండకు చెందిన జగదీష్ (16) మండలంలోని కాటిపేరికీ వేసవి సెలవుల నిమిత్తం వచ్చాడు. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో స్నేహితులతో కలిసి గ్రామానికి సమీపంలోని వ్యవసాయ బావిలోకి వెళ్లారు. ఈత ఆడుతుండగా ప్రమాదవశాత్తు అతను మునిగిపోయాడు. అందరూ ఎంత గాలించినా కనిపించకపోవడంతో పుంగనూరు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన రెస్క్యూ టీం తరలివచ్చి బావిని జల్లెడ పట్టింది. చివరకు జగదీష్ మృతదేహం లభ్యమైంది. జగదీష్ మృతదేహాన్ని చూసి కుటుంబీకులు బోరున విలిపించారు.



## చలివేంద్రం ప్రారంభం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పెనుమూరు మండలంలోని రామకృష్ణాపురం పంచాయతీలో చలివేంద్ర కేంద్రాన్ని శుక్రవారం చిత్తూరు లైన్ క్లబ్స్ ఆఫ్ గోల్డ్ అధ్యక్షుడు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.వి.శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గంగాధర్ నెల్లూరు, పెనుమూరు, తూగుండ్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద చలివేంద్ర శిబిరాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. త్వరలో తమ సొసైటీ ద్వారా పెనుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మెడిసిన్ స్టాక్ రూమ్, క్లినిక్ సెంటరు, ఏర్పాటు చేయనుంటే తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సంధ్య, శ్రీధర్, రాజశేఖర్ రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గంగాధర్ నెల్లూరు చైర్మన్ పావి రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ చిరంజీవి, రామకృష్ణాపురం సర్పంచ్ దూది వెంకటేష్ పాల్గొన్నారు.



## కృపా లక్ష్మికి సన్మానం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కృపలక్ష్మిని కొమరగుంట గ్రామ ప్రజలు సన్మానించారు. శుక్రవారం ఎన్నికల ప్రచారానికి కొమరగుంట గ్రామానికి రావడంతో ప్రజలు హారతులు ఇచ్చి సన్మానించారు. అనంతరం కృపా లక్ష్మి మాట్లాడుతూ తనపై మీరు చూపుతున్న ఆదరాభిమానాలు చూస్తుంటే తప్పకుండా అత్యధిక మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలన్నారు.



## గంగారపూర్ వాసులు టీడీపీలో చేరిక

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మండలం కొలమాసనపల్లి పంచాయతీ గంగాపూర్ గ్రామానికి చెందిన పలువురు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి సమక్షంలో ఆ గ్రామానికి చెందిన మహేందర్ రెడ్డి, మధుకుమార్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, జి.ఎస రెడ్డి, దివాకర్ రెడ్డి, ఏకాంబరం రెడ్డి,దేవేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి తదితరులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ పార్టీ కండువాలు వేసి సాధరంగా ఆయన ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులతోపాటు కొలమాసనపల్లి పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.



## వైసీపీ విస్తృత ప్రచారం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని కరిడిమడుగు గ్రామంలో రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి వైసిపి మేనిఫెస్టో లోని కరపత్రాలను ప్రజలకు అందించి ఎమ్మెల్యే వెంకటే గౌడ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలన్నారు. అదేవిధంగా చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డప్పఫ్యాన్ గుర్తుకుఓటు వేయాలనిఓటర్లను అభ్యర్థించారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు పై వేయాలన్నారు. మరలా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెదేపాతోనే మైనారిటీల అభివృద్ధి

**- బొజ్జల బృందమ్మ**

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తోనే ముస్లిమ్ మైనారిటీలకు అభివృద్ధి సాధ్యమని బొజ్జల బృందమ్మ తెలిపారు. శుక్రవారం రేణిగుంట పెద్ద మసీదు వద్ద సూపర్ సిక్స్ పథకాలను ముస్లిం సోదరులకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. నమాజ్ అనంతరం మసీదు ముస్లిం సోదరులతో మత పెద్దలతో బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే షాది తోఫా, రంజాన్ తోఫా, హజ్, పేద ముస్లింల అభివృద్ధికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తిరిగి అదే పాలన మరల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రావాలంటే రాబోయే ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని, కోరారు. గతంలో నా భర్త మాజీమంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అందించిన సుపరిపాలన విధంగానే బొజ్జల సుధీర్ రెడ్డి అందిస్తాడని నేను హామీ ఇస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, సీనియర్ నాయకుడు జీకే మునీర్, రేణిగుంట పంచాయతీ వార్డు సభ్యులు ఎంజీ రెడ్డి, ముస్లిం సోదరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీడీపీలోకి వలసల జోరు

**- పులివర్తి నాని సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నేతలు**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. శుక్రవారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో, టీడీపీ నేత తాతిరెడ్డి వెంకటేష్ రెడ్డి ఆధ్వర్యంలో రామచంద్రాపురం మండలం, కొత్తవేపకుప్పం పంచాయతీల కూనేపల్లికి చెందిన మాజీ సర్పంచ్ రామభద్ర, నీలవర్ణం, గంగ ముని, ఢిల్లీ, విమల, శ్యామల, బుజ్జమ్మ, ముని లక్ష్మి, వినాయకమ్మ, కాంతమ్మ, నాగార్జున్, కళ్యాణ్, వెంకటాద్రి, మాతయ్య, విక్కీ రాహుల్, వెంకయ్య, గిరిబాబు, జ్ఞానేంద్ర, చంద్ర, వెంకటాద్రి, వెంకటేష్, చైతన్య, శంకర్, సుబ్రహ్మణ్యం, డి సుబ్రమణ్యం, లక్ష్మయ్య తెలుగు దేశం పార్టీలో చేరారు. చెవిరెడ్డి కుటుంబ పాలనతో విసిగి పోయామని, నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, పులివర్తి నాని పోరాట పటిమ మిమ్మల్ని పార్టీలో చేరాలా చేశాయని తెలిపారు. మా పంచాయితీలో మెజారిటీ తీసుకువస్తామని పులివర్తి నానికి హామీ ఇచ్చారు.



## పాకాలలో వైసీపీకి బిగ్ షాక్...

**- టీడీపీలో పెద్ద ఎత్తున చేరికలు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పాకాల మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. వైసీపీలో ఇమడలేక తెలుగు దేశం పార్టీ సిద్ధాంతాలు నచ్చి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో పార్టీలో చేరుతున్నారు. శుక్రవారం పాకాల మండలం, ఉప్పరపల్లి పంచాయతీ, ఉప్పరపల్లికి చెందిన వైసీపీ నాయకులు ఎం.లోకనాథం, యన్. రామచంద్ర, యన్.కిషోర్ కుమార్, బాలాజీ, రవి, దేవ, మంజుల, రెడ్డెమ్మ, రూపేష్, తరుణ్, మహేష్, ధనరాజ్, సరస్వతి తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. అందరి అజెండా పులివర్తి నానిని భారీ మెజార్టీతో గెలిపించడమేనని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలు తీవ్ర అన్యాయానికి గురయ్యాయని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు.



## వైసీపీని ఇంటికి సాగనంపండి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** వైయస్సార్ ప్రభుత్వంలో రౌడీ రాజ్యం, భూ కబ్జాలు, అవినీతి ఎక్కువైనాయని కూటమి గెలుపుతోనే అభివృద్ధి మరింత సాధ్యమవుతుందని 45వ డివిజన్ అధ్యక్షులు లోకనాథ్ యాదవ్ తెలిపారు. తిరుపతి నియోజకవర్గ ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి ఆరని శ్రీనివాసులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శుక్రవారం తిరుపతి నగరంలోని భూపాల్ నగర్, ముత్తు మరియమ్మ గుడి వీధి, శివ జ్యోతి నగర్ పలు ప్రాంతాలలో ప్ర కూటమి కార్యకర్తలు ఇంటింటా ప్రచార నిర్వహించారు. తిరుపతి నగర ప్రజలు గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మధుసూదన్ యాదవ్, జగన్నాథం, రవి, కిరణ్, తులసి, సూరిబాబు, బాలరాజు, సుజాత, ఐసమ్మ, నాయుడమ్మ, లోకేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# క్రైస్తవుల సంక్షేమ బావుటగా షర్మిల

**- కాంగ్రెస్‌కు పూర్వ వైభవం**
**క్రైస్తవ నాయకుల మద్దతుతో జోరుగా ప్రచారం**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణం మదనపల్లె రోడ్డులో ఉన్న ఏ.వి.సీ కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశంలో పలమనేరు క్రైస్తవ నాయకులు, పాస్టర్లు మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పనితీరులపై ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రైస్తవులపై అరాచకాలు జరుగుతున్న నాయకులు గా ఉన్న వారు స్పందించకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మరికొన్ని కూటమి పార్టీలు ఆంధ్రప్రదేశ్‌ను మరో మణిపూర్ చేయాలని చూస్తున్నారన్నారు. ఇది ఇలాగే జరిగితే క్రైస్తవ వ్యవస్థ నాశనం అవుతుందని వాపోయారు. ఇలాంటి రోజులలో క్రైస్తవ పక్షాన ఘళమెత్తకలిగిన నాయకురాలు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిలమ్మ అంటూ కొనియాడారు. నేడు కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలిగా ఎన్నకవ్వడం సంతోషంగా ఉందన్నారు. రాజన్న రాజ్యాన్ని తీసుకుని రావాలని అమే పడుతున్న తపనకు అబినందిచారు.మోడీ హయాంలో ప్రస్తుతం దేశంలో క్రైస్తవులకు రక్షణ కొరవడిందన్నారు. చర్చిలపై దాడులు జరుగుతున్నా పాస్టర్ల పక్షాన పట్టించుకునే నాధుడు లేడని వాపోయారు. మత ప్రచారం పేరుతో పాస్టర్లపై అక్రమ కేసులు బనాయిస్తున్నప్పటికీ వారిని ఆదరించే వారు లేరన్నారు. బివిఎం శివ శంకర్ మాట్లాడుతూ పలమనేరు పట్టణంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. అనంతరం చర్చిల్లోని పాస్టర్లు ప్రార్థనలు చేయడంతో వరుణ దేవుడు కూడా కనికరించాడన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తిరుపతిలో డయల్ యువర్ ఈవో కార్యక్రమం



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి టిటిడి పరిపాలన భవనంలో డయల్ యువర్ ఈవో కార్యక్రమం శుక్రవారం ఉదయం నిర్వహించారు. భక్తుల వద్ద నుంచి టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి సలహాలు సూచనలు తీసుకున్నారు. భక్తులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. కార్యక్రమం అనంతరం ఈవో ఏవి ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ%ౌ%. తిరుమలలోని ఆకాశగంగ వద్ద శ్రీ బాలాంజనేయస్వామివారి ఆలయంలో జూన్ 1 నుండి 5వ తేదీ వరకు ఐదు రోజుల పాటు హనుమత్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వేసవి సెలవుల్లో తిరుమల శ్రీవారి దర్శనార్థం విశేషంగా విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టామన్నారు. క్యూలైన్లు, కంపార్ట్‌మెంట్లలో నిరంతరాయంగా అన్నప్రసాదాలు, మజ్జిగ, తాగునీరు, అల్పాహారం, వైద్య సౌకర్యాలను అందిస్తున్నామని అన్నారు. ఆలయ మాడ వీధుల్లో, భక్తుల సంచారం ఎక్కువగా ఉన్న అన్ని ప్రాంతాల్లోనూ, ఎండ వేడి నుండి ఉపశమనం కల్పించేందుకు చలువపందిళ్లు, చలువసున్నం, కార్పెట్లు ఏర్పాటు చేశాం. నేలపై నీళ్లతో ఎప్పటికప్పుడు పిచకారి చేస్తున్నామన్నారు. నారాయణగిరి ఉద్యానవనాలు, ఆలయ పరిసరాల్లో భక్తులు సేద తీరేందుకు తాత్కాలిక షెడ్లు ఏర్పాటుచేశామని తెలిపారు. మే 17 నుండి 19వ తేదీ వరకు తిరుమలలో శ్రీ పద్మావతీ పరిణయోత్సవాలు., మే 22న తిరుమల నారాయణగిరి ఉద్యానవనంలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు.

## మానిటరింగ్ సిస్టం యాప్ ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలపాలి

### - జాయింట్ కలెక్టర్ ఆర్ ఓ.పి.శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** గతంలో ఎన్నిసార్లు ఎన్నికల విధులు నిర్వహించినను కొత్తగానే ఉంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటన్నింగ్ అధికారి పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పివికేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు పిఓలు, ఏపీఓలు, సెక్టోరియల్, రూట్ ఆఫీసుర్లు ఈ నెల 13 పోలింగ్ రోజు న నిర్వహించే విధులకు సంబంధించి నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమాలను జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నిసార్లు ఎన్నికల విధులు నిర్వహించినను కొత్తగానే ఉంటుందన్నారు. ఎన్నికల నిర్వహణలో పిఓలు ఏపీలో పాత్ర చాలా కీలకమైందన్నారు. రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా వివిధ ఫార్మస్ పిల్ప్ చేయడం, ఈ వియంలకు సంబంధించి బియు, సియు,వి వి ప్యాట్ల కనెక్షన్ ఇవ్వడంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ సమయం ట్రైనర్స్ చెపేటపుడు జాగ్రత్తగా వి ని నోట్ చేసుకొవాలని ఏమైనా డౌట్స్ ఉంటే అప్పుడే అడిగి తెలుసుకోవాలన్నారు. 12వ తేదీ ఉదయం 7 గంటలకల్లా పిఓలు ఏపీఓలు, ఓపిఓలు సెక్టోరియల్ రూట్ ఆఫీసర్లు, పోలీసు, మైక్రో అబ్జర్వర్లు వీడియో గ్రాఫర్లు అందరు నియోజకవర్గ కేంద్రంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు రిటర్నింగ్ అధికారి వద్ద హాజరు కావాలన్నారు. సెక్టోరియల్ రూట్ ఆఫీసుర్లు, పి ఓ లు,ఏ పి ఓ లు, ఓ పిఓలు, మైక్రో అబ్జర్వర్లు వీడియో గ్రాఫర్లు,పోలీసు అందరు



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ ఆర్ ఓ.పి.శ్రీనివాసులు

కలసి వారికి సంబందించిన ఎలెక్షన్ మెటీరియల్ తీసుకొని, ఒంటి గంటకు భోజనం చేసుకొని బస్సుల్లో బయలుదేరి వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. 12 రాత్రికి 13 న పోలింగ్ కేంద్రాల వద్దనే కాఫీ,టి, స్నాక్స్, టిఫిన్,భోజనం సదుపాయాలు కల్పించారన్నారు.13 న ఉదయం 4 గంటలకల్లా రెడీగా ఉండి 5.30 గంటలకు పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్‌పోల్ 50 ఓట్లు వేయించాలన్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించాలన్నారు. పిఓలు ఎప్పటికప్పుడు పిఓ డైరీని, సంబందించిన ఫార్మస్ తయారీ చేసుకోవాలన్నారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎలక్షన్స్ విధులు నిర్వహిస్తున్న పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు, పివికె యన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఆర్ ఓ ఆధ్వర్యంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవలన్నారు.కార్యక్రమంలో ఏఆర్ఓలు డా. జె.అరుణ, శ్రీనివాసులు రెడ్డి, సెక్టోరియల్, రూట్ ఆఫీసుర్లు, పిఓలు, ఏపిఓలు పాల్గొన్నారు.

## వైసీపీకి తొత్తులుగా అధికారులు

- ఈసీ ఆదేశాలు పాటిస్తున్నారా.? వైసిపి ఆదేశాల పాటిస్తున్నారా.?
- అధికారులను అడ్డుకుంటున్న సిఎస్, డిజిపి లను బదిలీ చేయాలి
- డిటి అశోక్ రెడ్డిని ఎన్నికల విధులు నుంచి తప్పించాలి
- జనసేన పరిశీలకులు కూరగాయల లక్ష్మీపతి, కిరణ్ రాయల్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలో అధికారులు వైసిపికి తొత్తులుగా వ్యవహరిస్తూ వారికి అనుకూలంగా విధులు నిర్వహిస్తున్నారని, ఎన్నికలు విధులు నిర్వహించే అధికారులు ఎన్నికల కమిషన్ ఆదేశాలు పాటిస్తున్నారా.? లేక అధికారంలో లేని వైసిపి ఆదేశాల పాటిస్తున్నారా.? అని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్ ప్రశ్నించారు. శుక్రవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ తిరుపతి నియోజకవర్గం పరిశీలకులుగా వచ్చిన కూరగాయల లక్ష్మీపతిని పరిచయం చేస్తూ మీడియాతో మాట్లాడారు. జనసేనాని పవన్ కళ్యాణ్ పై ముద్రగడ పద్మనాభం ఎన్ని ఆరోపణలు చేసినా పిఠాపురం ప్రజల నమ్మరని...లక్ష మెజార్టీతో గాజు గ్లాసు గుర్తు ను గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ముద్రగడ్డ పద్మనాభం సొంత కూతురే ఆయన కు వ్యతిరేకమని, కన్న కూతురే తండ్రి మతించడం లేదని, మరోసారి ముద్రగడ ఓవరాక్షన్ చేస్తే జనసేన తాటతీస్తారని హెచ్చరించారు. వైసీపీ అధికారంలో లేకపోయినా అధికారులు వైకాపా భజన చేస్తున్నారని మండిపడ్డారు. తమను పోలీస్ అధికారులు ఆంక్షలకు



సమావేశంలో మాట్లాడుతున్న
కూరగాయల లక్ష్మీపతి, కిరణ్ రాయల్

గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తిరుపతిలో జరిగిన ఎన్నికల సమయంలో తన శైలిని చూపిన డిప్యూటీ తహసిల్దార్ అశోక్ రెడ్డిని ఎన్నికల విధుల నుంచి తప్పించాలన్నారు. నియోజకవర్గంలో 16 వేల ఓట్ల పోస్టల్ బ్యాలెట్ వ్యవహారంలో ఆయన అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తూ అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారని తమకు సమాచారం అందిందన్నారు. అధికారులు నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించాల్సి ఉంటే దానికి భిన్నంగా అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి లను ఎన్నికల విధుల నుంచి తప్పించాలని ఎలక్షన్ కమిషన్ కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టను ఖాయమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షుడు రాజారెడ్డి, అకేపాటి సుభాషిని, హేమ కుమార్, మునుస్వామి, సుమన్ పాల్గొన్నారు.

### 5, 6 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్

## వినియోగించుకోండి

### : ఎన్నికల అధికారి అదితి సింగ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ఈనెల 5 6 తేదీలలో ఎస్ వి ఆర్ట్స్ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవచ్చు ఎన్నికల అధికారి అతిథి సింగ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఓటరుగా నమోదైన ఉద్యోగులు, ఎలక్షన్ డ్యూటీలో పాల్గొని సిబ్బంది, అత్యవసర సర్వీస్ కు సంబంధించిన ఉద్యోగుల సౌకర్యార్థం ఓటు



హక్కును వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ పెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 9 గంటల నుంచి 6 గంటల వరకు పెసిలిటేషన్ సెంటర్స్ నందు తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చుని తెలిపారు. ఓటింగ్ కు వచ్చినప్పుడు తమ ఎన్నికల విధులకు నియమించబడిన ఉత్తర్వులు, ఉద్యోగి గుర్తింపు కార్డు, ఎపిక్ కార్డు లేదా ఏ ఇతర ఫోటో ఐడి తప్పనిసరిగా అంటే తెచ్చుకోవాలన్నారు. 6వ అత్యవసర సేవల సిబ్బంది, పోలీస్ సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చునని తెలిపారు.

## తిరుమలలో భారీ వర్షం



**తిరుమల, మేజర్ న్యూస్:** వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగేలా తిరుమలలో భారీ వర్షం కురిసింది. దాదాపు 39? డిగ్రీలు ఉన్న ఉష్ణోగ్రతలు వరుణుని రాకతో 20? డిగ్రీలకు తగ్గుముఖం పట్టింది. ఉదయం నుంచి తన ప్రభావాన్ని చూపే సూర్య భగవానుని వేడి నుంచి భారీ ఈదురు గాలులతో కూడిన వర్షంతో ఉపశమనం కలిగింది. వేసవి కాలంలో కురిసే వర్షం కావడంతో వడగండ్లతో కూడిన భారీ వర్షం కురిసింది. భక్తులు కొద్దిపాటి ఇబ్బందులకు గురి అయిన వేసవిలో ప్రకృతి ఇస్తున్న చల్లదనాన్ని ఆస్వాదిస్తున్నారు. తిరుమలలో రోడ్లు అన్ని వర్షపు నీటితో నిండి పోయాయి. భారీగా కురిసిన వర్షానికి నాలుగు మాధ వీదులు జలమయం కాగా..., స్వామి వారి దర్శనానికి వెళ్ళిన భక్తులు, స్వామి వారి దర్శనం అనంతరం బయటకు వచ్చిన భక్తులు వర్షానికి తడిచి ముద్ద అయ్యారు. స్వామి వారి దర్శనం తరువాత వెలుపలకు వచ్చిన భక్తులు తమ వసతి గృహాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అకాల వర్షంతో తిరుమలలో వాతావరణం మరింత చల్లగా ఆహ్లాదకరంగా ఉండడంతో భక్తులు చల్లదనాన్ని ఏంజాయ్ చేసారు. గురువారం కరుణ చూపిన వరుణ దేవుడు శుక్రవారం సైతం చల్లదనాన్ని ప్రసాదించాడు.





జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## మన అభ్యర్థి కిలివేటి సంజీవయ్యను

# గెలిపించుకుందాం

### - దువ్వూరు బాలచంద్రారెడ్డి

**దొరవారిసత్రం మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి సూళ్లూరుపేట నియోజకవర్గం లో వైకాపా పార్టీ నుండి పోటీలో ఉన్న కిలివేటి సంజీవయ్యను గెలిపించుకుందామంటూ సూళ్లూరుపేట చెంగాలమ్మ దేవస్థానం బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని ఏకొల్లు,వేణంబాకం, పాలెంపాడు గ్రామాల్లో ఆర్భాటంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలిని కరపత్రాలను పంపిణీ చేశారు. అదేవిధంగా తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి మద్దెల గురుమూర్తి గెలుపు కూడా మనందరం ఒకే గుర్తుపై ఇద్దరి అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రచారంలో ఓటర్లకు సూచించారు. అంతేకాకుండా ఈసారి కూడా మనందరం కలిసికట్టుగా జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకుంటే ప్రజలకు అందించే అభివృద్ధి పథకాల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేశారు. ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన నాయకులను వేణుంబాక వైకాపా పార్టీ నేతలు శాలువాలతో సత్కరించి ఆహ్వానించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఓడూరు రమణరెడ్డి, జడ్పిటిసి రమేష్ నెల్లూరుపల్లి సర్పంచ్ గోపిరెడ్డి,ఏకొల్లు సర్పంచి ఆవుల బ్లేస్సి వేణుంబాక మునస్వామినాయుడు, ఆవల అనిల్ కుమార్,హరిరెడ్డి బట్ట రమణయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో

# విస్తృత ప్రచారం!

**తిరుపతి అర్బన్, మేజర్ న్యూస్:** తిరుపతి లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చింతామోహన్ గెలుపుకై తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షులు యార్లపల్లి గోపి ఆధ్వర్యంలో తిరుపతి నగరంలోని గిరిపురం,పట్టునూలు వీధి, కోలా వీధి, చింతకాయల వీధి పరిసర ప్రాంతాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యార్లపల్లి గోపి మాట్లాడుతూ కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతా మోహన్ తిరుపతి పార్లమెంట్ లోని రుయా హాస్పిటల్,స్విమ్స్ హాస్పిటల్, దుగ్గరాజపట్నం ఓడరేవు,7 జాతీయ రహదారులు,ఇలా ఎన్నో సాధించిన ఘనత చింతా మోహన్ కు దక్కింది.కాబట్టి ఈ ఎన్నికలలో తిరుపతి లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చింతామోహన్ ను అఖండ మెజార్టీతో గెలిపిస్తే తిరుపతి పార్లమెంట్లో మరెన్నో కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోటుగారి భాస్కర్,తిరుపతి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ భాను ప్రకాష్ , తిరుపతి నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాగరాజు,ఎన్ ఎస్ యు ఐ తిరుపతి అధ్యక్షులు షేక్ జావేద్, జిల్లా ఓబీసీ కో-ఆర్డినేటర్ శాంతి యాదవ్,జిల్లా సేవాదళ్ కో-ఆర్డినేటర్ ముని శోభ,తిరుపతి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ఏఐయుడబ్ల్యూఈసి తిరుపతి జిల్లా అధ్యక్షులు పోతల భాస్కర్,ఏ ఐ యు డబ్ల్యూ ఈ సి తిరుపతి అధ్యక్షులు మక్బూల్ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కార్యదర్శి భాగ్యరాజ్,వెదురుకుప్పం మండల అధ్యక్షులు ఉమేష్,పీసీసీ సభ్యులు పరదేశి, తిరుపతి నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధి నరేష్ ,తిరుపతి నగర కాంగ్రెస్ కార్యదర్శి చంద్ర ,త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ట్స్ చదివిన విద్యార్థులు ఉత్తమ సమాజ నిర్మాతలు

### - శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల దినోత్సవంలో వీసీ శ్రీకాంత్ రెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఆర్ట్స్ చదివిన విద్యార్థులు ఉత్తమ సమాజ నిర్మాతలు అవుతారని శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శ్రీనివాస ఆడిటోరియంలో శుక్రవారం శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల దినోత్సవం ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పద్మనాభం అధ్యక్షతన ఘనంగా జరిగింది. విద్యార్థులు శ్రమతో, నేర్పుతో విద్యాభ్యాసం చేయాలని, ఆర్ట్స్ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. పట్టుదలతో చదివిన విద్యార్థులు భవిష్యత్తులో రాణిస్తారని చెప్పడానికి యస్వీయూలో లా చదివిన విద్యార్థులు జిల్లా జడ్జిలుగా ఉన్నారని తెలిపారు. చాలా సంవత్సరాల తర్వాత ఉపకులపతి చొరవతో కళాశాల దినోత్సవ ఉత్సవాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యస్వీయూ ఉపకులపతి ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మన అభిప్రాయంతో పాటు తోటి వారి అభిప్రాయాన్ని అర్థం చేసుకోవాలన్నారు. మన ప్రవర్తనను కాలాన్ని బట్టి దిశానిర్దేశం చేసుకుంటూ అభివృద్ధి పథంలో పయనించాలని విద్యార్థులను కోరారు. స్నేహం నాలుగు కాలాల పాటు శాశ్వతం కావాలంటే మనం అహంకార రాహిత్యంతో గడపాలని విద్యార్థులను కోరారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక అంశాలతో కూడిన




జ్ఞాపకాలతో విశ్వవిద్యాలయం నుండి వెళ్లాలని కోరారు. చదువుతో పాటు సామాజిక జ్ఞానం అవసరమని, ఆర్ట్స్ చదివిన వారిలో ఆ జ్ఞానం అధికంగా వుంటుందన్నారు. భావి భారత నిర్మాణంలో ఆర్ట్స్ చదివిన విద్యార్థుల పాత్ర అత్యుత్తమంగా వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ఆచార్య మురళీధర్, పాలకమండలి సభ్యులు ఆచార్య సుమకిరణ్ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, డీన్లు, యస్వీయూ ఆర్ట్స్ కళాశాల ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# ఇందిరమ్మ రాజ్యం కావాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయండి

### - ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కె పి ఎస్ వాసు

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తీసుకొచ్చే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఓటు వేసి గెలిపించాలని చంద్రగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కె పి ఎస్ వాసు పిలుపునిచ్చారు. శుక్రవారం చంద్రగిరి పట్టణంలో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. చంద్రగిరి కొత్తపేట లోకల్ ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేస్తూ కాంగ్రెస్



పార్టీ విడుదల చేసిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కె పి ఎస్ వాసు మాట్లాడుతూ, కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వెంటనే 10 ఏళ్ల ప్రత్యేక హెూదాపై సంతకం చేయడం జరుగుతుందని చెప్పారు.రైతులకు 2 లక్షల వరకూ రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆయన వివరించారు. ప్రతి పేద మహిళకు నెలకు 8500 రూపాయలు, ఏడాది లక్ష రూపాయలు అందజేయడం కాంగ్రెస్కే సాధ్యమని తెలిపారు.రైతాంగానికి పెట్టుబడిపై 50 శాత లాభంతో కొత్త మద్దతు ధర ప్రకటిస్తామని ఆయన వివరించారు. ఉపాధి హామీ కింద కూలీలలకు కనీస వేతనం 400 రూపాయలు తప్పకుండా కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక చట్టం తీసుకుని వస్తుందని ఆయన పేర్కొన్నారు.కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్య, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.25 లక్షల ఉద్యోగాల భర్తీ కాంగ్రెస్ పార్టీ చేస్తుందని డాక్టర్ కెపిఎస్ వాసు తెలిపారు.ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి మహిళ పేరుపై 5 లక్షలతో పక్కా ఇళ్లు నిర్మాణాలు. ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికీ పెన్షన్, వృద్ధులకు రూ4 వేలు, వికలాంగులకు రూ6 వేల పెన్షన్ అందజేయడం జరుగుతుందని ఆయన ప్రజలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని అదిరించి ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరారు.

# ప్రజా సంక్షేమానికి మార్గదర్శకులు సీఎం జగన్

### వైఎస్ఆర్సీపీ గెలుపుతో అభివృద్ధి

### ముస్లింలకు మైనారిటీ నేతల పిలుపు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** స్వార్థ రాజకీయ కుతంత్రాల మధ్య పేదల పక్షాన నిలిచి మొక్కవోని అకుంఠిత దీక్షితో ఎదురొడ్డి సఫలైన ఫలాలతో బడుగు, బలహీనవర్గాల జీవితాల్లో వెలుగులు నింపి ప్రజా సంక్షేమానికి మార్గదర్శకులు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డి అని వైఎస్ఆర్సిపి మైనారిటీ నేతలు స్పష్టం చేశారు. శుక్రవారం ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ఆర్సీపీ మైనారిటీ విభాగం రీజనల్ కో ఆర్డినేటర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్. ఖాదర్బాషా మాట్లాడారు. చెప్పింది చేయడం చేసింది చెప్పడం కర్తవ్యంగా ముందడుగు వేసే జగనన్న ప్రజా వ్యతిరేకులను సైతం ప్రజా బలంతో ఎదుర్కొనే దమ్మున్న నాయకుడన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నల్లచట్టాలను అమలు చేయనని అసెంబ్లీలో ఆమోద తీర్మానం పెడితే దుర్మార్గపు టిడీపీ నేతలు గైర్హాజరైనా నేనున్నానంటూ ముస్లింలకు మనోస్థైర్యం కల్పించిన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్కే దక్కుతుందన్నారు. టీడీపీతో పొత్తుపెట్టుకున్న బీజేపీకి ఎన్నికల అనంతరం మద్దతు ఇచ్చే ప్రసక్తి లేదని ఇటీవల సీఎన్ఎన్ఏ ఛానల్ ఇంటర్వ్యూలో సీఎం జగన్ స్పష్టం చేయడం ఆయన నిజాయితీకి నిదర్శమన్నారు. బీజేపీ, కాంగ్రెస్ రెండూ చంద్రబాబుకు తొత్తులుగా మారిపోయాయని, బాబు, రేవంత్ రెడ్డి కుట్ర చేసి తన చెల్లి షర్మిలను తనపై ఉసిగొల్పారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై సంచలన వ్యాఖాలు చేశారని గుర్తు చేశారు. నిరంతరం ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం సరిత సిస్తూ ప్రజల గుండెల్లో సంక్షేము సారథిగా నిలిచిన జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో మైనారిటీల ఓట్లు ఎంతో కీలకం కానున్నాయని తెలిపారు. మైనారిటీల అభ్యున్నతికి కృషి చేస్తున్న వైఎస్ఆర్సీపీ గెలిపించి తద్వారా భావితరాల ఉజ్వల భవితకు దోహదపడాలని పిలువు నిచ్చారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి చాంద్బాషా, ముస్లిం మైనారిటీ నాయకులు గపూర్, షేక్ ఇనయతుల్లా, షేక్ మహ్మద్, మాలిక్, వివిధ మసీదుల ముత్తవల్లిలు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమం కోసం టిడిపికే ఓటేయండి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమం కోసం టిడిపికే ఓటేయండి అని చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ కోరారు. శుక్రవారం చిత్తూరు నగరంలోని 17 ,18 వార్డుల్లో జరిగిన రోడ్ షోలో పాల్గొన్న ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు , చిత్తూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్‌కు సాదర స్వాగతం పలికిన చిత్తూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు టిడిపి సీనియర్ నేత కాజూరు బాలాజీ నేతృత్వంలో జరిగిన రోడ్షోకు తరలివచ్చిన మహిళలు 17, 18 వార్డుకు సంబంధించిన ప్రజలు సైకిల్ గుర్తుకే మా ఓటు అంటూ నినదించారు.



## చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ప్రత్యేక పూజలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ భారీ మెజారిటీతో గెలవాలని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని కూటమి నాయకులు పూజలు చేసి మొక్కులు చెల్లించారు. శుక్రవారం తాతయ్య గుంట గంగమ్మ ఆలయం మాజీ చైర్మన్ ఆర్ సి మునికృష్ణ ఆధ్వర్యంలో వెయ్యి కళ్ళు దుత్తలతో మోకాళ్ల మీద కూర్చొని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ ఆలయం మాజీ పాలకమండలి సభ్యులు, ఎన్డీఏ కూటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని తాటిమాకుల కండ్రిక గ్రామంలో విద్యుత్ షాక్ గురై మహేష్‌బాబు (49) మృతి చెందిన సంఘటన జరిగింది. శుక్రవారం మహేష్ బాబు తమ పొలము వద్ద బోరు మోటర్ మరమ్మతుకు కావడంతో బోర్‌లో నుంచి ఇనుప పైపులు బయటకు తీస్తున్న సందర్భంగా చేతిలోని ఇనుప పైపు బరువుకు వాలి విద్యుత్ తీగ పై పడింది దీంతో విద్యుత్ షాక్ గురై మహేష్ బాబు కిందపడ పోయాడు. బోరు వద్ద మెకానికల్, కూలీలు మహేష్ బాబును విద్యుత్తు లైన్ నుండి దూరంగా తీసుకుని వచ్చి నీళ్లు పోసి గుండెను తట్టి ప్రథమ చికిత్స కుప్పం బాదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. వైద్యులు పరిశీలించి మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆస్పత్రికి తీసుకెళ్లమని సూచించారు. 108 వాహనం రాకపోవడంతో ప్రైవేటు వాహనంలో తిరుపతికి తీసుకెళ్లారు. రుయా హాస్పిటల్‌లో వైద్యులు పరిశీలించి వైద్య పరీక్షలు చేస్తుండగా మృతి చెందాడు. పోలీసులకు మహేష్ బాబు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిరంజీవి తెలిపారు.




## ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్‌లను గెలిపించాలని 27వ డివిజన్ పరిధిలో క్లస్టర్ ఇంచార్జి పులిగోరు మురళీకృష్ణారెడ్డి శుక్రవారం ఇంటింటికి కలపత్రాలు పంచుతూ విస్తృత ప్రచారం చేశారు. తిరుపతిలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలు అరికట్టాలంటే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థికి గాజు గ్లాసు గుర్తుపై, ఎంపీ అభ్యర్థి కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో వైసిపి అక్రమాలను అడ్డుకుంటూ దీటుగా ఎదుర్కొంటామని తెలిపారు. నాలుగు రోజులుగా తెలుగంగ నీళ్లు రాక ప్రజలు శాపనార్థాలు పెడుతున్నారని, ఆరణి శ్రీనివాసులు ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ప్రతిరోజు క్రమం తప్పకుండా తెలుగు గంగా నీళ్లు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ నాగ ప్రతాప్, మునిరాజా, దేవరాజులు, జెఎంసి వెంకటేష్, రమేష్, ఆది, భాస్కర్, సాయి, ఖాదర్, రమేష్, ఎంబీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఎన్డీఏ కూటమికే ముస్లింల మద్ధతు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని టిడిపి సీనియర్ నాయకులు వూకా విజయ్ కుమార్ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం నెహ్రూ నగర్‌లో జరిగిన ఇంటింటా ప్రచారంలో ఉమ్మడి మ్యానిఫెస్టోలో మైనార్టీలకు కేటాయించిన సంక్షేమ పథకాలను ఆయన ముస్లింలకు వివరించారు. జనసేన ఎన్నికల గుర్తైన గాజు గ్లాస్‌కు ఓటు వేసి ఆరణి శ్రీనివాసులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హయాద్, జాఫర్, కాజా, ఖాదర్ బాషా, అక్రమ్, వసీం, రఫీ, ఆదినారాయణ, ముని కృష్ణ, మధు, జ్ఞాన శేఖర్ పాల్గొన్నారు.



# అక్కా... ఫ్యాన్ గుర్తుకే మన ఓటు

**కామిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ముమ్మర ప్రచారం**

**ప్రచారంలో పాల్గొన్న కిలివేటి, మద్దిల**



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** అక్కా, అన్న, తమ్ముడు, చెల్లి, అవ్వా, తాత ఫ్యాన్ గుర్తుకే మన ఓటు అంటూ సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మండలంలో జోరు ఎత్తునఎన్నికల ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని శుక్రవారం నాడు 17 పంచాయతీలలో జోరు ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి సూళ్లురుపేట నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ వైసీపీ ఎంపి అభ్యర్థి మద్దిల గురుమూర్తి హాజరయ్యారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ టీడీపి అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు చెప్తున్న మోసపూరిత మాటలను ఎవరు నమ్మకండి అని తెలియచేసారు. గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము మరింత అభివృద్ధి బాటలో నడవాలంటే, రాష్ట్ర ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు అందాలంటే సియం జగన్మోహన్ రెడ్డి ని మరోమారు ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్.డి. సి.సి.బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సూళ్లురుపేట నియోజకవర్గం నుండి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కిలివేటి సంజీవయ్యను, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ వైసీపీ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న మద్దిల గురుమూర్తిను మీ అమూల్యమైన ఓటు ద్వారా ఫ్యాన్ గుర్తుపై ముద్రించి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలం రెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,వైసీపీ మండల అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం, జేసీఎస్ కన్వీనర్ రఘు నాయుడు, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు మద్దాలి సోమశేఖర్ రెడ్డి, యువజన విభాగ అధ్యక్షులు ఓడూరు వినోద్ కుమార్ రెడ్డి, వైస్ఎంపిపి బెల్లపు వెంకట రాఘవ రెడ్డి, నాయకులు లింగం నాయుడు, పివి రమణారెడ్డి, అట్ల గోపాల్,ఏల్లు మోహన్, వీర కుమార్, కట్టా బాలసుబ్రమణ్యం, కుదిరి చక్రపాణి,పసల రమణ, అట్ల కృష్ణయ్య, మించల మురళి, బండి బాలు, సాగి జితేంద్ర, మట్టిపాటి చెంగయ్య,సోషల్ మీడియా సైనికులు పాల్గొన్నారు.

## మద్యం సేవించిన ఆటో డ్రైవర్‌కు జైలు శిక్ష

**11మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున జరిమానా**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నగరంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులకు భారీ జరిమానాతో పాటు జైలుశిక్ష విధించారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ఆదేశాల మేరకు నగరంలో ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి 11 మంది ముద్దాయిలను 4వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ తిరుపతి కోర్టులో హాజరు పరచగా జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి 10వేలు చొప్పున 11 మందికి లక్ష10 వేలు జరిమానా విధించారు. వారిలో అధిక మోతాదు మద్యం సేవించి పట్టుబడిన ఇద్దరు ఆటో డ్రైవర్లకు ఒక్కొక్కరికి 2 రోజుల చొప్పున జైలు శిక్ష, మరొక టాక్సీ డ్రైవర్‌కు కోర్టు ప్రారంభ సమయం నుండి సూర్యాస్త మయం వరకు పబ్లిక్ కోర్టు నందు ముద్దాయిలు నిలబడిన ప్రదేశంలో నిలుచునే ఉండాలని శుక్రవారం తీర్పునిచ్చారు. అలాగే నగరంలో రోడ్డుకి రెండువైపులా బుట్టలు, గంపలు, తోపుడు బండ్లు పెట్టుకొని వాహనదారులకు ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తూ ట్రాఫిక్‌కు అవాంతరాలు కలిగిస్తున్న చిరువ్యాపారులను మే నెలకు సంబంధించి 25 మందిని స్పెషల్ కోర్టు ఇన్చార్జ్ మూడవ అదనపు సివిల్ జడ్జ్ సంధ్యారాణి ముందు శుక్రవారం హాజరు చేయగా ఒక్కొక్కరికి రూ.200ల చొప్పున మొత్తం రూ.5,000లను జరిమాన విధించారు. నగరంలో ఇంఫోర్స్మెంట్ విధులను పెంచి ఒకవైపు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ, మరోవైపు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి శిక్ష పడేటట్లు కృషిచేసిన తిరుపతి ట్రాఫిక్ డిఎస్పి రమణ కుమార్, ట్రాఫిక్ పోలీసులను జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ అభినందించారు.

## ప్రసాదరావు గెలిపే లక్ష్యంగా పనిచేద్దాం

**- దళితుల సత్తా చాటుదాం**

**- టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పీటర్ పిలుపు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి దుగ్గుమల్ల ప్రసాద్‌రావును గెలిపించుకోవడమే లక్ష్యంగా తాను పనిచేస్తానని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పీటర్ అన్నారు. చిత్తూరు ఎంపీ టికెట్ ఆశించి రాకపోవడంతో ఆయన మనస్థాపాని గురై పార్టీకి కొన్ని రోజులపాటుగా పీటర్ దూరంగా ఉన్నారు. పార్టీ అధిష్టానం, జిల్లా నాయకులు, అనుచరవర్గం నిర్ణయం మేరకు శుక్రవారం ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్ రావును కలిసి అభినందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు మంచి వ్యక్తి దళితుల అభివృద్ధికి కృషి చేస్తారనే విషయం తెలుసుకోవడం జరిగిందని ఈ నేపథ్యంలో ఆయనను కలిసి అభినందించాన్నారు. దగ్గుమళ్ళ ప్రసాద్‌రావును గెలిపించడానికి జిల్లా వ్యాప్తంగా ప్రచారం నిర్వహించి ఎస్సీలందరినీ ఒక తాటిపై తీసుకువచ్చి గెలిపించుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అదే సమయంలో దళితుల సత్తా చాటుతామన్నారు. ప్రతి ఒక్కరూ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు ఓటు వేసి పీటర్ గెలిపించాలని అభ్యర్థించారు.



# వాడ..వాడలా.. జోరుగా ఫ్యాన్ ప్రచారం..

**- అభివృద్ధిని చూసి ఆదరించండి....**

**- ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయండి...**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ఎన్నికల సమయం ఆసన్నం కావడంతో శుక్రవారం పెనుమూరు మండలం సచివాలయం పరిధిలోని వాడవాడలా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని జోరు సాగించారు. మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్లు మహాశయులారా అభివృద్ధిని చూసి ఆదరించండి.. తమ అమూల్యమైన ఓటు ఓటు ఫ్యాన్ గుర్తుపై రెండుసార్లు ఓటు వేసి జగనన్న ప్రభుత్వాన్ని గెలిపించాలని వారి కోరారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి గడప..గడపకు.. చేరవేసి ఫ్యాను గుర్తుపై ఓటు వేసే విధంగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఈవీఎం ల ద్వారా మొదటి ఒకటో నెంబర్ గుర్తు ఫ్యాన్ గుర్తు అని దానిపై రెండుసార్లు నొక్కి మన గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి, ఎంపీ అభ్యర్థి రెడ్డప్పను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఓటర్లకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జోరుగా పాశం సునీల్ కుమార్ ఎన్నికల ప్రచారం

**కోట, మేజర్‌న్యూస్:** గూడూరు నియోజకవర్గ పరిధిలోని కోట మండలంలో నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మండలంలోని శుక్రవారం కేశవరం, మద్దాలి కండ్రిగ, రాఘవాపురం, కొక్కుపాడు గ్రామాలలో టిడిపి రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి పలగాటి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు. పాశం సునీల్ కుమార్ ను గజమాలతో సత్కరించి తప్పెట్లు తాళాలతో ఘన స్వాగతం పలికారు. పాశం సునీల్ కుమార్ ఓటర్ల నుదేశించి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. మేనిఫెస్టోలో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి 15000 రూపాయలు చొప్పున అందజేస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను మేనిఫెస్టోలోని అంశాలను సవివరంగా వివరిస్తూ మహిళలందరూ సైకిల్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో పాశం సునీల్ కుమార్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రైతు విభాగ కార్యదర్శి పలగాటి భాస్కర్ రెడ్డి, ఎరటపల్లి వసంత కుమార్ రెడ్డి, ఎరటపల్లి శ్యామసుందర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు చిల్లకూరు దశరథరామిరెడ్డి, పేర్నాటి ఆనందరెడ్డి, రమేష్ రెడ్డి ,కావేటి సంజీవరెడ్డి ,పలకాటి జితేందర్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చాపల శ్రీనివాసులు, టిడిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి వేణు, తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు జలీల్ అహ్మద్, మండల పార్టీ అధ్యక్షుడు మద్దాలి సర్వోత్తమ్ రెడ్డి, నెల్లూరు మోహన్ రెడ్డి, సంశుద్ధిన్, తూపిలి రాధాకృష్ణారెడ్డి, కోకర్ల మధు యాదవ్, కోటేశ్వరరావు, పిండి వెంకట కృష్ణయ్య కొత్తపాలెం ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.



## మీ ఆదరాభిమానాలు మరువలేనివి : థామస్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** తనపై మీరు చూపుతున్న ఆదరాభిమానాలు మరువలేనివని జీడీ నెల్లూరు టిడిపి అభ్యర్థి డాక్టర్ వి.ఎం.థామస్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెరుమాళ్ళపల్లి, గొడుగు చింత పంచాయతీల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. టిడిపి అభ్యర్థి థామస్‌కు ప్రతి గ్రామంలో బ్రహ్మరథం పట్టారు. ప్రజలు తెలుగుదేశం పార్టీపై చూపుతున్న అభిమానం చూస్తుంటే తప్పకుండా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ప్రజలు ఇంత ఆదరాభిమానాలు చూపుతుంటే నిజంగా వైసిపి పూర్తిగా తెరమరగు అవుతుందని ఆయన అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తనను, ఎంపీ అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ గురుసాల కిషన్ చంద్, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, టిడిపి నాయకులు శ్రీరాములు రెడ్డి, రామకృష్ణారెడ్డి, వర్మ, నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి

**- తొట్టంబేడు తెలుగుదేశం పార్టీ**

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం కంచినిపల్లి పంచాయతీలో, టిడిపి జనసేన, బిజెపి, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల, వెంకట సుధీర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా సూపర్ సిక్స్, పథకాల గురించి, ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్ర, కార్యదర్శి గాలి చలపతి నాయుడు, ఎస్.వి.కిరణ్, నాయుడు కంచనపల్లి మోహన్, తిరుపతి పార్లమెంట్, యువత అధికార ప్రతినిధి, చెన్ను, రాఘవులు యాదవ్, మాజీ, జడ్పిటిసి, వెంకటాచలం, సీనియర్ నాయకులు శంకర్ నాయుడు, కొనాలి, రమేష్,, సంద్ర మహేష్ నాయుడు, సింగమల సునీలు,ఎస్ వెంకట్ రెడ్డి, ప్రభాకర్ నాయుడు, మాజీ సర్పంచ్, హరిబాబు బత్తల విజయ్ కుమార్ గాలి, దిలీప్ నాయుడు, శోభన్ నాయుడు,నాయుడు,నాయుడు, ఏరా స్వామి తెలుగుదేశం పార్టీ టిడిపి సభ్యులు పాల్గొన్నారు.



## రజకులు మద్దతు కూటమికే

**మోసం చేసిన జగన్‌ను ఇంటికి సాగనంపుతాం : నాగరాజు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రజకులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని, కూటమి పార్టీలకే రజకులు మద్దతు ఇస్తామని రాష్ట్ర రజకజన సేవా సంఘం ఉపాధ్యక్షులు మల్లెల నాగరాజు స్పష్టం చేశారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రజకులకు వైసిపి అన్యాయం చేసిందని, రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని పోరాడుతున్నా పట్టించుకోలేదన్నారు. రజకుల పట్ల రాష్ట్ర వ్యాప్తంగా చిన్న చూపు చూస్తూ వంచనకు గురి చేశారన్నారు. అందుకే కూటమి పార్టీలకు మద్దతుగా రజకులందరం నిలుస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో శంకర్, అశోక్, సుధాకర్, కరాటే చంద్ర, యశోద, లింగయ్య, శివయ్య, సుబ్రహ్మణ్యం, శేఖర్, మురళి, రవి, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# జగనన్నకు ఓటేద్దాం... సంక్షేమ పథకాలను కాపాడుకుందాం

**- అంజూరు తారక శ్రీనివాసులు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నాలుగు మాడవీధుల్లో 14వార్డ్‌లో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు. వైయస్సార్సీపి నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైయస్సార్సీపి తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి గురుమూర్తి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ నవరత్న సంక్షేమ పథకాలు కొనసాగించాలంటే మళ్లీ సీఎం జగన్మోహన్ రెడ్డి కావాలన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని 14 వార్డుల్లో వైసీపీ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం చేపట్టి నవరత్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మళ్లీ వైసీపీకి ఓటేయాలని అంజూరు తారక శ్రీనివాసులు అభ్యర్థించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని, ఎంపీ గురుమూర్తిని మరోసారి గెలిపించి కాళహస్తి అభివృద్ధికి సహకరించాలని కోరారు. సంక్షేమ నవరత్న పథకాలు కొనసాగాలంటే మళ్ళీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు గుమ్మడి బాలకృష్ణయ్య, స్వర్ణ మూర్తి, కొండు గారి కృష్ణమూర్తి, ఎస్వీఆర్ ప్రభాకర్,పగడాల రాజు, కంట ఉదయ్ కుమార్, సెన్నీరుకుప్పం శేఖర్, ముగరాల గణేష్, కొండూరు నరసింహులు, అంజూరు లక్ష్మణ గిరిబాబు,ఉత్తరంజి శరవణ, పోలస్వామి కార్తికేయన్, పూడి రవి,వేలూరు రమేష్,పులి రామ చంద్ర, మత్తయ్యా, చింతామణి పందు, ఆవుల శ్రీనివాసులు, పుట్టం రాజా ముదిరాజ్, పాలమంగళం రవి, గరికిపాటి చంద్ర, గిరిప్రసాద్ గౌడ్, చానభాష, జుమ్మెషా, నజీర్, ముని రెడ్డి,పుట్ట హరి, ఎం కుమార్, రవి, బాలిశెట్టి నరసింహులు, చింతామణి యానాది, మైనంపాటి మస్తాన్, ధన, రాజేంద్ర, పత్తి, మళ్ళీ, సత్య, శ్రీనాథ్, ఉదయకిరణ్, మాలతి, మణికంత, శేఖర్, మణి, దినేష్, ప్రకాష్, అప్పని సుధాకర్, బుగ్గ హరి, సుధీర్, ప్రసాద్, వినోద్ కుమార్, వంశీకృష్ణ, మనోజ్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 8న ప్రధాని మోదీ రాక

**- జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** భారత ప్రధాని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యటన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి సంబంధిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వర్చువల్ విధానంలో శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేయగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్పి కృష్ణ కాంత్



పటేల్ పాల్గొని వివరిస్తూ భారత ప్రధాని పర్యటనకు మార్గదర్శకాల మేరకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిఎస్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు భారత ప్రధాని పర్యటనకు ఏర్పాట్లు చేపట్టాలని ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ వివరిస్తూ తిరుపతి విమానాశ్రయానికి గౌ.భారత ప్రధాని మే8న మధ్యాహ్నం చేరుకుని రాజంపేట నందలి పబ్లిక్ మీటింగ్ కొరకు హెలికాప్టర్‌లో బయల్దేరి వెళ్లి పాల్గొని తిరిగి సాయంత్రం తిరుపతి విమానాశ్రయం చేరుకుని విజయవాడకి బయల్దేరి వెళ్లనున్న నేపథ్యంలో మార్గదర్శకాల మేరకు అన్నిరకాల చర్యలు తీసుకుంటామని సిఎస్‌కు తెలిపారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణనే కూటమి లక్ష్యం

**బీసీలందరూ కూటమి అభ్యర్థులను గెలిపించండి**

**గౌడ ఆత్మీయ సమావేశంలో కూటమినేతల పిలుపు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర దగ్గర పడ్డాయని, బీసీలను అనగ తొక్కుతున్న వైసిపిని ఇంటికి సాగనంపి ప్రజాస్వామ్య పరిరక్షణకే కట్టుబడిన కూటమి నాయకుల గెలుపు లక్ష్యంగా బీసీలందరూ కృషి చేయాలని కూటమి నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఓ ప్రైవేట్ హొటల్లో గౌడ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ అభ్యర్థి వరప్రసాద్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మోహన్, జనసేన ఉమ్మడి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కుమారుడు మదన్ పాల్గొని మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో అక్రమాలకు భూకబ్జాలకు అక్రమాలకు భూకబ్జాలకు పాల్పడుతు అరాచక పాలన చేస్తున్న వైసీపీకి గట్టిగా బుద్ధి చెప్పాలని, ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఆరణి శ్రీనివాసులు, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్‌లను సార్వత్రిక ఎన్నికల్లో బీసీలందరూ అండగా నిలిచి అఖండ మెజారితో గెలిపించాలని కోరారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే ప్రజలు వ్యతిరేకత మొదలయిదున్నారు. స్థానిక ఎన్నికల్లో నామినేషన్లు కూడా వేయనీకుండా అడ్డుకున్నారు. ఆ ఎన్నికల్లో వైసిపి నైతికంగా ఓడిపోయిందన్నారు. జనసేన టిడిపి బిజెపి పోటీ చేసి ఉంటే వైసిపి చిత్తుచిత్తుగా ఓడేదన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు రక్షణ, యువతకు ఉద్యోగాలు, లేకుండా పోయాయిన్నారు. జగన్ అధికారం మీద ఉన్న శ్రద్ధ పాలనపై లేదన్నారు. మళ్లీ సీఎం అవడం కోసం ధనం, దౌర్జన్యాలను ఆయుధాలుగా మార్చుకున్నారు. ప్రకృతి వనరులతో పాటు రాష్ట్రాన్ని లూటీ చేయడమే జగన్ తన లక్ష్యంగా మార్చుకున్నారని విమర్శించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలలో దొంగ ఓట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మూడు పార్టీలు సమన్వయంతో పనిచేసి జగన్ రెడ్డిని ఇంటికి పిలుపునిచ్చారు. బీసీల తోడ్పాటు చాలా అవసరమని అందరికీ తెలియజేశారు. జనసేన టిడిపి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీ భవన్, కాపు భవన్, జగజీవన్ రామ్ భవన్ ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ఉమ్మడి ప్రభుత్వం ఉంటుంది అని తెలియజేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు జల్లి మధుసూదన్, టిడిపి నాయకులు నైనారు శ్రీనివాసులు, నాగరాజుగౌడ్, గౌడ్ సంఘం నాయకులు అలాగాని బాబు, తుమ్మల చెంగయ్య గౌడ్, యశోద గౌడ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

